# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 22-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 126 పేజీలు:6 వెల: రూ.1/-


## కేటీఆర్ దావోస్ పర్యటన విజయవంతం.. రాష్ట్రానికి రూ. 21 వేల కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్, జనవరి 21: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ దావోస్ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. పెట్టుబడులే లక్ష్యంగా జరిగిన 2023 ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు పర్యటన విజయవంతమైందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. 4 రోజుల్లో 52 వాణిజ్య, 6 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 ప్యానెల్ చర్చలు జరిగినట్లు కేటీఆర్ వెల్లడించారు. దావోస్ పర్యటన సందర్భంగా తెలంగాణకు రూ. 21 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని కేటీఆర్ ప్రకటించారు.

సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ రూ. 16 వేల కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో మరో 3 డాటా సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు దావోస్ వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. గ్లోబల్ మల్టీ బ్రాండ్ రెస్టారెంట్ కంపెనీ ఇన్‌స్పైర్ బ్రాండ్స్ హైదరాబాద్‌లో తమ సపోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన విషయం విదితమే.

## తెలంగాణకు రావడానికి ప్రధాని మోడీ సమ్మతి!

హైదరాబాద్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వాస్తవానికి సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించడంతోపాటు దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి రూ.2400 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రధాని జనవరి 19న హైదరాబాద్ కు రావాల్సి ఉంది. అయితే మోడీ ఇతర నిశ్చితార్థాల కారణంగా పర్యటన రద్దయింది. ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణకు రావడానికి ఆయన సమ్మతి తెలిపినట్లు సమాచారం.మొదట్లో లోక్‌సభ ప్రవాస్ ప్రచారంలో భాగంగా తెలంగాణలోని బిజెపి నాయకులు జనవరి 28న హైదరాబాద్లో పార్టీ అగ్రనేత కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల 2024 కోసం బలహీనమైన నియోజకవర్గాల్లో పార్టీ పనితీరును ఎలా మెరుగుపరుచుకోవాలనే దానిపై చర్చించడానికి అమిత్ షా పార్టీ నేతలతో సమావేశమవుతారని భావిస్తున్నారు. ఆయన పార్టీ నేతలతో సమావేశమై ఎన్నికల సన్నాహకానికి సంబంధించి పార్టీకి మార్గదర్శకాలు ఇవ్వాల్సి ఉంది.అయితే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున చివరి నిమిషంలో అమిత్ షా తన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ఇది తెలంగాణలో బీజేపీకి ఊరటనిచ్చింది. అయితే ఫిబ్రవరి 13న ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్కు వస్తున్నారని శనివారం బీజేపీ నేతలకు సమాచారం అందింది.సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో ఆధునీకరణ పనులను ప్రారంభించడంతో పాటు కొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన మరికొన్నింటికి ఆయన ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న మోదీ అక్కడి నుంచి పార్టీ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. గతసారి కూడా మునుగోడు ఉప ఎన్నికల ఫలితాల తర్వాత బేగంపేటలో జరిగిన భారీ ర్యాలీలో మోడీ ప్రసంగించారు.

## బడ్జెట్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష



హైదరాబాద్, జనవరి 21:తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2023–24 ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుతో పాటు ఆ శాఖ అధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 3 లేదా 5వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్ రూ.2.85 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్ల వరకు ఉండొచ్చని ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

వాస్తవానికి రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి ఎండ్ టి వాంం లో ప్రవేశపెడుతుంటారు. అయితే సీఎం కేసీఆర్ కొన్ని నెలలుగా జాతీయ రాజకీయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టిన సంగతి తెలిసిందే.

టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత వేగం మరింత పెరిగింది. ముఖ్యంగా ఖమ్మం సభతో దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ గురించి, తెలంగాణ గురించి ఆలోచించడం మొదలుపెట్టారు. మూడు రాష్ట్రాల సీఎంలు, ఇద్దరు జాతీయ పార్టీల కీలక నేతలు హాజరుకావడంతో దేశ రాజకీయాల్లో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి.

అనేక రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ రాజకీయాల్లో మరింత వేగం, చొరవ పెరగాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్టు తెలిసింది. ఇందుకోసం తెలంగాణ బడ్జెట్‌ను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతుంది.

ఇందులో రాష్ట్రానికి సంబంధించి తేలాల్సిన లెక్కలు రెండు మాత్రమే ఉంటాయి. ఎఫ్ఆర్బీఎం రూపంలో రాష్ట్రానికి వచ్చేది ఎంత? కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటా (డివొల్యూషన్–స్టేట్స్ షేర్ ఇన్ సెంట్రల్ ట్యాక్సెస్) ఎంత వస్తుంది? అన్న రెండు అంశాలు తెలిస్తే సరిపోతుంది. ఫిబ్రవరి 1న కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టగానే రాష్ట్రానికి వచ్చే నిధులపై అధికారులు ఒక అంచనాకు వస్తారు. ఈ మేరకు ఈ వారంలో కసరత్తు పూర్తి చేసి, కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్దిరోజుల్లోనే రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం.

2022–23లో ప్రభుత్వ వ్యయం ఇప్పటికే రూ.2 లక్షల కోట్లు దాటినట్టు అంచనా. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా రెండు నెలలు మిగిలి ఉన్నాయి. అవి కూడా కలుపుకొంటే రూ.2.10 లక్షల కోట్ల నుంచి రూ.2.15 లక్షల కోట్ల వరకు లెక్క తేలుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్ర సొంత ఆదాయ (స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూ) వృద్ధిలో తెలంగాణ దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించినట్టు సమాచారం. రాష్ట్ర సొంత ఆదాయం (ఎస్‌వోఆర్) 19–20 శాతం వృద్ధి నమోదు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## కంటి వెలుగుపై కలెక్టర్లతో సీఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్, జనవరి 21:: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్ నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మెహంతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ఇప్పటివరకు క్షేత్ర స్థాయి క్యాంప్‌ల నిర్వహణ విజయవంతంగా జరుగుతుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొదటి రెండు రోజుల్లో 3.87 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన 97,335 మందికి కళ్ళద్దాల పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో వున్న బఫర్ టీమ్స్ ఉపయోగించి ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కోర్టు భవన సముదాయాలు, పోలీస్ బెటాలీయన్లు, జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్‌ల వద్ద ప్రత్యేక కంటి వెలుగు క్యాంప్‌లను నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు శాంతి కుమారి సూచించారు. కంటి అద్దాల నిల్వలను (స్టాక్స్) వివరాలను రోజు వారిగా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంప్‌ల నిర్వహణ చేపట్టాలని సీఎస్ సూచించారు.

## తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 21: తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం కింగ్ కోఠి లోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కాలేజీ లో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో వివిధ కాలేజీల విద్యార్థులతో సినీ వాల్యుషన్ కార్యాక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రతిభ ఉంటే ఏ రంగంలోనైనా గొప్పగా రాణించవచ్చని అన్నారు. ఆర్ఆర్ఆర్‌లోని నాటు నాటు పాటకు గోల్డెన్ గ్లోబ్ అవార్డు రావడం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణమని వెల్లడించారు. స్క్రిప్ట్, యాక్టింగ్, డైరెక్షన్, సంగీతం, షార్ట్ ఫిలిమ్‌ల నిర్మాణం వంటి విభాగాలలో విద్యార్థులు తమ ప్రతిభ ను చాటేందుకు సినీ వాల్యుషన్ కార్యక్రమం ఎంతో ఉప యోగపడుతుందని అన్నారు.



పరిశ్రమలోకి అనేకమంది కొత్తవారు వచ్చి తమ ప్రతిభ తో గుర్తింపును పొందుతున్న విషయాన్ని గుర్తుచేశారు. విద్యార్థులు కూడా ఇలాంటి వేదికల ద్వారా తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ సుందర్ రెడ్డి, మర్రిరెడ్డి, లాస్య మధుకర్, సీల్వ, కురువిల్లా, సుశీల్‌రావు, కరుణా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లు పూర్తి : మంత్రి గంగుల కమలాకర్



హైదరాబాద్, జనవరి 21:: రాష్ట్రంలో వానాకాలం ధాన్యం సేకరణ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ముగిసిందని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఉన్నతాధికారులతో కలిసి వానాకాలం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరిస్తున్న వ్యవసాయ అనుకూల విధానాలతో ధాన్యం సేకరణ ఏఏటికాయేడు పెరిగిపోతుందని వెల్లడించారు.

అక్టోబర్ 21న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా 94 రోజుల పాటు కొనసాగిందని అన్నారు. ఎక్కడైనా ఆలస్యంగా నాట్లు వేసిన రైతుల వద్ద ధాన్యం ఉంటే ఈ నెల 24 వరకూ సేకరిస్తామని అన్నారు. రికార్డు స్థాయిలో 64.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని తెలిపారు. రైతులకు అందుబాటులోనే 7024 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు.

వీటి ద్వారా 13,570 కోట్ల విలువ గల 64.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 9 లక్షల 76వేల మంది రైతుల నుంచి సేకరించామన్నారు. ఓపీఎంఎస్ లో నమోదైన 12,700 కోట్లను చెల్లించామని మిగతావారికి సైతం వారం రోజుల్లోనే డబ్బులు అందజేస్తామన్నారు. ధాన్యం సేకరణకు 16 కోట్ల గన్నీలు వాడగా అదనంగా మరో ఐదున్నర కోట్ల గన్నీలు అందుబాటులో ఉంచామని తెలిపారు.

ఈ వానాకాలంలో అత్యధికంగా నిజామాబాద్ లో 5.86 లక్షల మెట్రిక్ టన్నులు, కామారెడ్డిలో 4.75, నల్గొండలో 4.13, మెదక్ 3.95, జగిత్యాలలో 3.79 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని మంత్రి పేర్కొన్నారు. అత్యల్పంగా ఆదిలాబాద్ లో 2,264 మెట్రిక్ టన్నులు, మేడ్చల్‌లో 14,361, ఆసిఫాబాద్ లో 21,548, రంగారెడ్డి 22,164, గద్వాల్లో24181 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ఈ ధాన్యం సీఎంఆర్ ప్రక్రియ సైతం వేగంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, జాయింట్ కమిషనర్ ఉషారాణి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జీఎం రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో దళిత అభ్యున్నతికి ప్రభుత్వం కృషి ప్రశంసనీయం: తమిళనాడు శాసనసభ్యుల బృందం

హైదరాబాద్, జనవరి 21: తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభ్యున్నతికి జరుగుతున్న కృషి ప్రశంసనీయమని తమిళనాడు విసికె శాసనసభ్యులు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లోని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్‌ను వీసికె పార్టీ ఫ్లోర్ లీడర్ ఎస్.సెల్వన్, ఎస్.ఎస్.బాలాజీతో పాటు పలువురు అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల బృందం సందర్శించింది.

తెలంగాణలో దళితుల కోసం అమలువుతున్న పథకాలపై తాము అధ్యయనం చేస్తునట్లు వారు వెల్లడించారు. పాలకుల నిర్లక్ష్యంతో నేటికి అణగారిన వర్గాలుగా ఉంటున్న దళితుల జీవనస్థితి,గతులలో తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు వంటి పథకాలతో ప్రపంచ దేశాలను ఆకర్శిస్తుందన్నారు.

విద్యతోనే అభ్యున్నతి అని చెప్పిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఆరంతస్థుల భవనంలో 27 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం నభూతో అన్న విధంగా చేపట్టిందని వెల్లడించారు. దళిత్ స్టడీ సెంటర్ తెలంగాణలో దళితుల అభ్యున్నతికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని కొనియాడారు. తమిళనాడులో ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టేందుకు శాసనసభ వేదికగా తమవంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

వారి వెంట సీడీఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు, సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తితో పాటు చెన్నై కార్నర్ స్టోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రిచర్డ్ దేవదాస్, త్రివేండ్రం ఎస్ఏఎస్వై స్టేట్ కో ఆర్డినేటర్ మురుగప్పన్, ఈడీ డాక్టర్ వివి రమేశ్‌నాథన్, తమిళనాడు సోషల్ వాచ్ ఈడీ కుమార్, ప్రతినిధుల బృందం సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం : మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 21: సికింద్రాబాద్ రామ్ గోపాల్‌పేట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన భవనాన్ని అధికారుల తో కలిసి మంత్రి శనివారం సందర్శించారు. కాలిపోయిన భవన శిథిలాలను క్రేన్ సహాయంతో పరిశీలించారు.

అనంతరం ఆయన బస్తీవాసులతో మాట్లాడారు. రెండురోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో ఇంకా మంటలు చల్లారకపోవడంతో ఫైర్ అధికారులు ఫోమ్ తో స్ప్రే చేస్తున్నారని వెల్లడించారు. క్లూస్ టీమ్ తో పాటు జీహెచ్ఎంసీ, వివిధ శాఖల అధికాంలు భవనాన్ని పరిశీలిస్తున్నారని తెలిపారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేనిపోని ఆరోపణలు చేయడం పద్దతి కాదన్నారు. 2008 లో బిల్డింగ్ రెగ్యులరైజ్ స్కీం ఆగిపోయిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ద్వారా ఖజానా నింపుకుంటున్నారని కేంద్రమంత్రి మాట్లాడటం శోచనీయమని అన్నారు. కాలిపోయిన భవనం చుట్టూ ఉన్న ఇళ్ల వారికి పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని వివరించారు భవనం కూల్చివేత సందర్భంలో బస్తీలో ఉన్న ఇళ్లకు నష్టం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని పేర్కొన్నారు.పక్క భవనాలకు నష్టం జరగకుండా కొత్త టెక్నాలజీతో భవనాన్ని కూల్చడానికి రెండురోజుల సమయం పడుతుందని స్పష్టం చేశారు. భవనంలో డెడ్ బాడీలు కనిపించడం లేదని, ఎవరూ కూడా లోపలికి వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. ఈ నెల 25న ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

## సీతా రామచంద్రస్వామిని దర్శించుకున్న గోలి మోహన్



రాజన్న సిరిసిల్ల, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారామస్వామిని, అలాగే నాగయ్య పల్లి దుబ్బ రాజరాజేశ్వర స్వామిని, నాగారం కోదండరామస్వామిని అధ్యగోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, అలాగే ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్టు తెలిపారు . వారి వెంట స్థానిక , ప్రజాప్రతినిధులు , నాయకులు , తదితరులు , ఉన్నారు

## అధికారం కోసం విభేదాలు సృష్టిస్తున్న బీజేపీని నమ్మొద్దు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి, జనవరి 21: బీజేపీ నాయకులు అధికారం కోసం ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఆరోపించారు. శనివారం కందుకూరు మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న విష ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొట్టా లని పిలుపునిచ్చారు.మతతత్వ పార్టీ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, యువకులు ఆ పార్టీ రొంపిలో పడకుండా చూడాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్‌ను విస్తరించారని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత కరెంట్ తదితర పథకాలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని బీజేపీ, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు. చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఏర్పడడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు భయపడుతున్నారని వివరించారు. ప్రజలకు సీఎం కేసీఆర్ పాలనపై నమ్మకం, విశ్వాసం కలిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడిపల్లి సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): ఈరోజు శనివారం మాఘ అమావాస్య సందర్భంగా మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని రాజన్న ఆలయ మాజీ చైర్మన్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ గారు దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని వారు స్వామివారిని వేడుకున్నారు. వారి వెంట కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, అమృత రావు, నందు అశోక్, సాగర్, రాములు, మల్లారెడ్డి, కొక్కుల రాజు, వేణు రెడ్డి, గుమ్మడి బాబు, మహేందర్ రెడ్డి, సలీం, మారుతి, సందీప్, కరుణాకర్ ,సాయిశ్రీనివాస్ అనిల్ , శివ, గణేష్, పాకాల వినయ్ గౌడ్, మనోహర్ ,వెంకటేష్ ,రాజు తదితరులు ఉన్నారు.



### చరిత్రలో నేటినిజం



కేం॥ శ్రీ కాంతగల పాత్రలలో
తేజోవతుల నటన ఊపి భీవరుల నమో
వాకము లను గూనె - సినిమా
లోకమ్మునవ నమ్రులా శి రోడ్కరు శిఖశిలోక్!!

–రాధశ్రీ

( జనవరి 22 నమ్రతా శిరోద్కర్ జననం...)



సెల్:9494481210


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



ఆహ్వానం

సరోజం

డా॥ సరోజన బంద ఆత్మకథ

ఆవిష్కరణ సభ

తేది: 22 జనవరి 2023 ఆదివారం మధ్యాహ్నం 1.30 గం॥లకు

వేదిక: శివానంద ఆశ్రమం

పద్మారావునగర్, సికింద్రాబాద్ (గాంధీ హాస్పిటల్ వెనక)

| | | |
|---|---|---|
| సభాధ్యక్షులు | : | ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, పూర్వ అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం |
| ఆవిష్కర్త | : | శ్రీమతి ఎం. ఛాయారతన్, I.A.S. |
| ముఖ్యఅతిథి | : | శ్రీ జూలూరు గౌరీశంకర్, అధ్యక్షులు తెలంగాణ సాహిత్య అకాడమి |
| గౌరవ అతిథి | : | శ్రీ బండ శివప్రసాద్, అడ్వకేట్ జనరల్, తెలంగాణ |
| ప్రత్యేక అతిథి | : | శ్రీ టి. చిరంజీవులు, I.A.S. |
| ఆత్మీయ అతిథులు | : | డా॥ బొడ్డు ప్రభాకర్, ప్రిన్సిపాల్, ఉస్మానియా మెడికల్ కళాశాల (రి) |
| | | డా॥ జి. శ్రీధర్, న్యూరో ఫిజీషియన్ |
| | | డా॥ సంగిశెట్టి శ్రీనివాస్, ప్రముఖ విమర్శకులు |
| పుస్తక పరిచయం | : | డా॥ వెల్దండి శ్రీధర్, తెలుగు అధ్యాపకులు |

అపర్ణ పబ్లికేషన్స్

హైదరాబాద్

# డిజిటల్ రంగులు పులుముకుంటున్న పోస్టల్ శాఖ

## (15 – 21 జనవరి 'జాతీయ పిన్‌కోడ్ వారోత్సవాలు' సందర్భంగా)

1990ల్లో భారత తంతి తపాలా విభాగం ద్వారా రోజుకు 20 మిలియన్ల ఉత్తరాలు బట్వాడా జరిగేవి. సాంకేతిక విప్లవంతో కమ్యూనికేషన్ల రంగం డిజిటలైజ్ కావడంతో అనివార్యంగా వచ్చిపడిన పెను మార్పుల మూలంగా నేడు రోజుకు ఒక మిలియన్ కన్న తక్కువ ఉత్తరాలను మాత్రమే పోస్ట్ ఆఫీసులు బట్వాడా చేస్తున్నాయి. మారుతున్న శాస్త్రసాంకేతికతకు అనుగుణంగా నేడు పోస్ట్ ఆఫీసులు డిజిటల్ రంగులు పూసుకొని, బ్యాంకుల వలె ఆర్థిక లావాదేవీలను కూడా నిర్వహిస్తూ తమ ఉనికిని, మనుగడను అనివార్య చాకచక్యంతో కొనసాగిస్తున్నాయి.

### పిన్‌కోడ్ ప్రాధాన్యత:

తంతి, తపాలా విభాగం ఉత్తరాల బట్వాడాను సులభంగా, వేగంగా, స్పష్టంగా, అనాయాసంగా పంపిణీ చేయడానికి ఉద్దేశించబడిన ప్రత్యేక ఆరు అంకెల సంఖ్యను "పిన్‌కోడ్ నెంబర్" అంటున్నాం. తొలి దశలో పోస్టల్ ఇండెక్స్ నెంబర్ లేదా పిన్‌కోడ్ విధానాన్ని తపాలాశాఖలో మూడు పిన్ జోన్స్‌గా (మద్రాస్, బెంగాల్, బొంబాయి) ప్రారంభించారు. దేశ స్వాతంత్ర్య అనంతరం తంతి తపాల శాఖను ఎనిమిది పిన్ జోన్స్‌గా విభజించి (9వ జోన్‌గా ఇండియన్ ఆర్మీ) ఆరు అంకెల పిన్‌కోడ్‌ను ప్రవేశపెట్టారు. పిన్‌కోట్ ప్రాధాన్యతను ప్రచారం చేయడానికి ప్రతిఏటా 15 – 21 జనవరి వరకు 'పిన్‌కోడ్ వారోత్సవాలను' కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ బాధ్యులు ఘనంగా నిర్వహిస్తారు. మన దేశంలోని రాష్ట్రం, జిల్లా, మండలం మరియు గ్రామ పేస్ట్ ఆఫీసుల చిరునామా తెలిపే ఆరు అంకెల సంఖ్యను పిన్‌కోడ్ నెంబర్‌గా నిర్ణయించి సులభంగా, తేలికగా ఉత్తరాలను బట్వాడా చేయడానికి ఉపయోగిస్తారు.

### పిన్‌కోడ్ అంతరార్థం:

ప్రస్తుతం వినియోగిస్తున్న పిన్‌కోడ్ విధానాన్ని 15 ఆగష్టు 1972న బి.వి. శ్రీరామ్ ప్రవేశపెట్టారు. పిన్‌కోడ్‌లోని మె?దటి అంకె దేశంలోని జోన్ లేదా ప్రాంతం లేదా రాష్ట్రాన్ని, రెండు–మూడవ అంకెలు జిల్లాను, చివరి మూడు అంకెలు పోస్టాఫీసును తెలియజేస్తాయి. 5వ పిన్‌జోన్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్నాటక వస్తాయి. ఉదాహరణగా 505001 పిన్‌కోడ్‌ను విశ్లేషిద్దాం. మె?దటి 5 అంకె ఆంధ్ర/తెలంగాణ/కర్నాటక జోన్‌ను సూచిస్తుంది. 2వ మరియు 3వ అంకెలు 05 జిల్లా కరీంనగర్‌ను సూచిస్తాయి. చివరి మూడు అంకెలు 001 జిల్లాలో కరీంనగర్ పట్టణ పోస్టాఫీస్‌ను సూచిస్తుంది.

డిజిటల్ యుగంలో ఈ–మెయిల్స్, వాట్సాప్, ట్విట్టర్, యస్‌యంయస్, ఇన్స్టాగ్రామ్, స్మార్ట్ చరవాణి లాంటి నవ్య విప్లవంలో ఉత్తరప్రత్యుత్తరాల అలవాటు బాగా తగ్గినప్పటికీ, పోస్టాఫీస్‌లు నేటికీ ముఖ్యమైన సమాచారాలను సుదూరతీరాలకు, దేశ మారుమూల ప్రదేశాలకు చేరవేర్చడంలో సఫలీకృతం అవుతున్నాయి. మనం పంపించే ఉత్తరాలలో ఖచ్చితమైన చిరునామాతో పాటు పిన్‌కోడ్ సంఖ్యను వ్రాయడం ద్వారా సులభ సత్వర బట్వాడాలో పోస్టల్ సిబ్బందికి సహకరిద్దాం, పోస్టల్ సిబ్బంది సేవలను కొనియాడుదాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పైలెట్లుకు అవార్డు



ములుగు , జనవరి 20: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లాకు చెందిన ములుగు 108 అంబులెన్స్ లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పైలెట్లు కు ఉత్తమ రాష్ట్రస్థాయి బెస్ట్ కే ఎం పి ఎల్ అవార్డు లభించినది అవార్డుతోపాటు 1008 రూపాయల నగదు కూడా తీసుకోవడం జరిగింది ఈ అవార్డును జీవీకే ఎంఆర్ఐ సీఈవో నిజీశ్రీవవట గారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది వీరిని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ గారు మరియు ములుగు భూపాలపల్లి జిల్లాల ఈఎంఈ మెరుగు నరేష్ గారు అభినందించారు. ములుగు జిల్లా ములుగు అంబులెన్సులో విధులు నిర్వహిస్తున్న పైలెట్లు కంది శంకర్ మరియు కక్కుసారంగం గార్లు మేము చేసిన పనిని గుర్తించి మాకు ఈ అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు

## వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీ ఏ. వి రంగనాథ్



వరంగల్, జనవరి 21:వరంగల్ కమిషనర్ అఫ్ పోలీస్ శ్రీ ఏ. వి రంగనాథ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా అదనపు ఎస్. పి(ఓ. ఎస్. డి ములుగు భూపాలపల్లి )శ్రీ గౌష్ ఆలం ఐ.పి.ఎస్ మరియు ఏ. ఎస్. పి ములుగు శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ. పి. ఎస్ వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ ఏ. వి రంగనాథ్ గారిని ములుగు జిల్లా అదనపు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్(ఆపరేషన్స్ )గా విధులు నిర్వహిస్తున్న శ్రీ గౌష్ ఆలం ఐ. పి. ఎస్ గారు శనివారం హనుమకొండ కమిషనర్ అఫ్ పోలీస్ గారి కార్యాలయం లో శ్రీ ఏ. వి. రంగనాథ్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం వారు శాంతి భద్రతల నిర్వహణ లో భాగంగా పలు అంశాలను చర్చించడం జరిగింది. గత కొంత కాలంగా మావోయిస్టుల కదలికలు పెరుగుతున్న నేపథ్యంలో వారిని అణచివేయడం లో భాగంగా ములుగు ఏజెన్సీ ప్రాంతంలో ని ప్రజలకు అవగాహనా కల్పించడం శాంతి భద్రతలకు విఘాతం కలిగించే మావోయిస్టుల పైన ఉక్కు పాదం మోపడంలో ఓ. ఎస్. డి శ్రీ గౌష్ ఆలం గారు సఫలీకృతం అయ్యారని కొనియాడారు. ములుగు జిల్లా ప్రజలతో మమేకమై ప్రజలలో ఒకరిగా వారి సమస్యలను పరిష్కరిస్తున్న ఏఎస్పీ ములుగు శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ గారిని అభినందించారు.

## భార్య పుట్టింట్లో ఉండటంపై ఆగ్రహంతో.. ప్రైవేట్ భాగాన్ని నరుక్కున్న వ్యక్తి

పాట్నా, జనవరి 21: భార్య పుట్టింట్లో ఉండటంపై ఆగ్రహం చెందిన ఒక వ్యక్తి తన ప్రైవేట్ భాగాన్ని నరుక్కున్నాడు. దీంతో ప్రభుత్వ వైద్య కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. బీహార్‌లోని మాధేపురాలో ఈ సంఘటన జరిగింది. గోల్‌పరా పోలీస్ స్టేషన్ పరిధిలోని మలోథ్ ప్రాంతానికి చెందిన అనితతో 25 ఏళ్ల కృష్ణ బసుకి కొన్నేళ్ల కిందట పెళ్లైంది. ఆ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడితో సహా నలుగురు సంతానం.

కాగా, కృష్ణ పని కోసం పంజాబ్ వెళ్లి అక్కడ ఉంటున్నాడు. రెండు నెలల కిందట తన సొంత ప్రాంతమైన మాధేపురాలోని రజనీ నయానగర్‌కు వచ్చాడు. అయితే అతడి భార్య అనిత పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

దీనిపై ఆగ్రహించిన కృష్ణ శుక్రవారం రాత్రి పదునైన కత్తితో తన ప్రైవేట్ భాగాన్ని నరుక్కున్నాడు. రక్తం మడుగుల్లో పడి ఉన్న అతడ్ని గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ వైద్య కాలేజీ హాస్పిటల్‌కు తరలించారు. అతడికి చికిత్స అందిస్తున్నామని, ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. మరోవైపు కృష్ణ మానసికస్థితి సరిగా లేదని స్థానికులు వెల్లడించారు.

## ఎట్టకేలకు గాంధీభవన్ మెట్లెక్కిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి..

### – రేవంత్‌రెడ్డితో ప్రత్యేక భేటీ

హైదరాబాద్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్): కొంతకాలంగా గాంధీభవన్‌కు దూరంగా ఉంటున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎట్టకేలకు గాంధీభవన్ మెట్లెక్కారు. గాంధీభవన్‌కు రావడమే కాదు.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాంగ్రెస్ లో ఇమడలేక, వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల ఎజెండాతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. మునుగోడు ఉప ఎన్నికతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయన చర్చకు నిలిచారు. మునుగోడు ఉప ఎన్నికలో వెంకట్‌రెడ్డి ప్రచారానికి దూరంగా ఉన్నారు. అదే సమయంలో రేవంత్‌రెడ్డిని టార్గెట్‌చేస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డితో పాటు రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా కాంగ్రెస్ సీనియర్ నేతలందరూ ఒక్కటై వేగంగా పావులు కదిపారు. నిన్నటి వరకూ రేవంత్ పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన వారు.. ఇప్పుడు బాహాటంగానే ఆరోపణలు గుప్పిస్తున్నారు. అసంతృప్తి కాస్తా.. అసమ్మతిగా మారింది. ముఖ్యంగా మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి తర్వాత రేవంత్‌పై విమర్శల దాడి పెరగ్గా.. టీపీసీసీ కమిటీల కూర్పు దానికి మరింత ఆజ్యం పోసింది. టీడీపీ నుంచి వలస వచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారంటూ సీనియర్ నేతలందరూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ కాంగ్రెస్‌కు ఇన్‌చార్జిగా మా



ణిక్ రావ్ ఠాక్రే ను ఆ పార్టీ అధిష్ఠానం నియమించింది. తెలంగాణ కాంగ్రెస్ లో ఉన్న అసంతృప్తులను చల్లార్చేందుకు ఆయన ఈ రోజు గాంధీభవన్ లో కాంగ్రెస్ నేతలతో సమావేశయ్యారు. ఈ నెల 26 నుంచి కాంగ్రెస్ చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి పార్టీ నేతలు, అనుబంధ సంఘాలను పూర్తిగా సమాయత్తపర్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రచారం, ఎన్నికల నిర్వహణ, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీలతో గాంధీ భవన్‌లో మాణిక్ రావ్ విడివిడిగా భేటీ అయ్యారు. రేవంత్‌రెడ్డి, ఇంచార్జి కార్యదర్శులతో సమావేశమయ్యారు. రేపు (శనివారం) ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ కార్యవర్గాలతో విడివిడిగా సమావేశమవుతారు.

## హిందీ, ఇంగ్లిష్‌తో పాటు 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించిన ఎస్ ఎస్ సికి కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 21:మల్టీ టాస్కింగ్ (నాన్ టెక్నికల్) స్టాఫ్ ఎగ్జామ్ 2022ను తొలిసారిగా హిందీ, ఇంగ్లిష్ తో పాటు 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని నిర్ణయించిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ ఎస్ సి) కృషిని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) ; పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ అండ్ స్పేస్ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు.

ఉద్యోగార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా ఉన్న ఈ నిర్ణయం భాషాపరమైన అవరోధం వల్ల ఏ ఒక్కరికీ అవకాశం దక్కకుండా, నష్టపోకుండా చూడాలని జితేంద్ర సింగ్ అన్నారు.

పదమూడు ప్రాంతీయ భాషలలో ఉర్దూ, తమిళం, మలయాళం, తెలుగు, కన్నడ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కొంకణి, మణిపురి (మీతీ), మరాఠీ, ఒడియా, పంజాబీ.

ఇంతకుముందు ఇంగ్లిష్, హిందీ లాంగ్వేజెస్ లో మాత్రం జరిగే ఈ పరీక్షల ను ప్రాంతీయ భాషల్లో జరపాలన్న వివిధ రాష్ట్రాలకు, ముఖ్యంగా దక్షిణ భారతదేశానికి చెందిన అభ్యర్థుల చిరకాల డిమాండ్ ను ఈ చర్య నెరవేరుస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దీనివల్ల దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.

ఈ చారిత్రాత్మక నిర్ణయం తర్వాత క్రమంగా రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ లో పేర్కొన్న అన్ని భాషలను చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

2022 నవంబర్ లో వారణాసిలో "కాశీ తమిళ సంగమం" ప్రారంభోత్సవం సందర్భంగా మోదీజీ "ప్రపంచంలోని పురాతన సజీవ భాషల (ఉదా:తమిళం) లో ఒకటిగా ఉన్నప్పటికీ, దానిని పూర్తిగా గౌరవించడంలో మనచిత్తశుద్ధి లోపించింది" అని వ్యాఖ్యానించడాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. "తమిళ వారసత్వాన్ని పరిరక్షించి సుసంపన్నం చేయాల్సిన బాధ్యత 130 కోట్ల మంది భారతీయులపై ఉంది.. భాషా భేదాలను తొలగించి భావోద్వేగ ఐక్యతను నెలకొల్పాలని గుర్తుంచుకోవాలి." అన్నారు.

ప్రాంతీయ అసమానతలను రూపుమాపడానికి, రాజ్యాంగ ఆదర్శాలను సాధించడానికి, అదే సమయంలో మన దేశంలోని భాషా వైవిధ్యాన్ని కీర్తించడానికి జనాభాలోని వివిధ వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిరంతర కృషి అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే పరీక్షల విధానం, సిలబస్, పరీక్షలు నిర్వహించే మాధ్యమంతో సహా సమీక్షించడానికి సిబ్బంది, శిక్షణ శాఖ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు.

బహుళ భాషల్లో కింది స్థాయి పోస్టులకు పరీక్షలు నిర్వహించడం మంచిదని, తొలుత కొన్ని భాషలతో ప్రారంభించి, ఆ తర్వాత క్రమంగా రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూలు లో పేర్కొన్న అన్ని భాషలను చేర్చేలా పెంచాలని కమిటీ సిఫార్సు చేసినట్టు చెప్పారు. కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ భారత ప్రభుత్వ అతిపెద్ద రిక్రూటింగ్ ఏజెన్సీలలో ఒకటి, భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు/ డిపార్ట్‌మెంట్లలోని అన్ని గ్రూప్ బి (నాన్–గెజిటెడ్) , గ్రూప్ సి(నాన్–టెక్నికల్ పోస్టులు)కి రిక్రూట్‌మెంట్ చేయడం దీని ప్రధాన బాధ్యత. కమిషన్ నిర్వహించే పరీక్షల మాధ్యమం సాధారణంగా హిందీ ఇంగ్లీష్. .

## భారత కోస్ట్ గార్డ్, రక్షణ మంత్రిత్వ శాఖ సహకారంతో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మిలిటరీ టాటూ మరియు గిరిజన నృత్య ప్రదర్శన -ఆది శౌర్య-పర్వ్ పరాక్రమ్ కా కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 21:గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖతో కలిసి, భారత తీర రక్షక దళం సమన్వయ సంస్థ గా, అమృత్ మహోత్సవ్ ప్రత్యేక సందర్భంగా మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ (పరాక్రమ్ దివస్) 126వ జయంతిని పురస్కరించుకుని మిలిటరీ టాటూ మరియు గిరిజన నృత్య ఉత్సవం 'ఆది శౌర్య–పర్వ్ పరాక్రమ్ కా'ను న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో 2023 జనవరి 23 మరియు 24 తేదీల్లో నిర్వహిస్తోంది. ఈ ఉత్సవం లో సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రదర్శించడానికి మిలిటరీ టాటూ, భారతదేశ వ్యాప్తంగా ఉన్న గిరిజన సంఘాలచే గిరిజన సంస్కృతి వైవిధ్యపు అందాన్ని ప్రదర్శించే ఉత్సాహపూరిత నృత్య ప్రదర్శనలు ఉంటాయి. ఛత్తీస్‌గఢ్, కేరళ, రాజస్థాన్, జార్ఖండ్, లడఖ్, మధ్యప్రదేశ్ మరియు మరిన్ని రాష్ట్రాల నుండి గిరిజన నృత్య బృందాలు వేదిక వద్దకు చేరుకున్నాయి. హిమాచల్ ప్రదేశ్ నుండి గడ్డి నాతి, గుజరాత్ నుండి సిద్ధి ధమాల్, పశ్చిమ బెంగాల్ నుండి పురూలియా చౌ మరియు మరెన్నో అద్భుతమైన నృత్యాలను ప్రేక్షకులు చూస్తారు. రిహార్సల్స్‌ను పరిశీలించడానికి శ్రీమతి. ఆర్ జయ,గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నిన్న అంటే 19 జనవరి 2023న వేదికను సందర్శించారు. ఆమె రక్షణ మంత్రిత్వ శాఖ, ఇండియన్ కోస్ట్ గార్డ్ మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని కూడా నిర్వహించారు.

అద్భుతమైన కార్యక్రమాలకు, ముఖ్యంగా గిరిజన నృత్యాలకు అలంకరణ వస్తువులు తో కూడిన డ్రెస్ రిహార్సల్స్ గత కొంతకాలంగా కొనసాగుతున్నాయి. 1200 మందికి పైగా ప్రదర్శకులు తమ కళారూపాలను మెరుగుపరుస్తున్నారు. వారు తమ మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనలతో నగరాన్ని అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. సందర్శకులను ఆకట్టుకునేందుకు వేదికను ప్రాంగణంలోపల, స్టేడియం సముదాయం వెలుపల గిరిజన కళారూపాలతో అలంకరించారు. రెండు మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులు వైభవంగా గా ఘనంగా విజయవంతం చేసేందుకు సన్నాహాలను పరిశీలిస్తున్నారు.

ముగింపు కార్యక్రమం లో ప్రసిద్ధ నేపథ్య గాయకుడు శ్రీ కైలాష్ ఖేర్ ప్రదర్శనతో పాటు సైనిక టాటూ మరియు గిరిజన నృత్యాలు రెండింటిని కలిపి ప్రదర్శించే చివరి అద్భుతమైన ప్రదర్శనను ప్రదర్శిస్తారు. రెండు రోజుల్లో 60,000 మందికి పైగా ప్రజలు వేదిక వద్దకు వచ్చే అవకాశం ఉంది.

## నివాస కేంద్రీకరణ మరియు 'ఈజ్ ఆఫ్ లివింగ్' వంటి ఐదు ఫోకస్ ప్రాంతాలపై యుఐడీఏఐ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 21:ఆధార్ దేశంలోని వయోజన జనాభా ప్రజల సంఖ్యలో సార్వత్రిక స్థాయికి చేరుకుంది. దీంతో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడీఏఐ) ప్రజలకు వారి దైనందిన జీవితంలో నిరంతర సహాయాన్ని అందించడానికి, డేటా భద్రతను మరింత మెరుగుపరచడానికి, సుపరిపాలనను అందించే విషయమై ఐదు ప్రధాన రంగాలలో కీలకంగా పని చేయాలని యుఐడీఏఐ నిర్ణయించింది. నివాస కేంద్రీకరణ, ఆధార్ వినియోగాన్ని విస్తరించడం, భద్రత మరియు గోప్యత, నిరంతర సాంకేతికత అప్‌గ్రేడేషన్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో సహకరించడం, ఎస్డీజీ 16.9 (అందరికీ చట్టపరమైన గుర్తింపును అందించడం) సాధించాలనే వారి ఆకాంక్షలో వారికి మద్దతు ఇవ్వడమనే ఐదు అంశాలపై ప్రధానంగా పని చేయాలని నిర్ణయించింది. కెవాడియా (గుజరాత్)లో జరిగిన మేథొమథన కార్యక్రమంలోఈ ఐదు ఫోకస్ ప్రాంతాలు చర్చించబడ్డాయి.

ఈ సందర్భంగా యుఐడీఏఐ సీఈఓ డాక్టర్ సౌరభ్ గార్గ్ మాట్లాడుతూ ప్రజల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడంలో నివాసితులకు ఎలా తోడ్పాటు అందించాలనే దానిపై, సేవలను పొందడంలో వారి అనుభవాన్ని మెరుగుపరచడం ఎలా అనే దానిపై సంస్థ నిరంతరం దృష్టి సారిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. సులభంగా జీవించడానికి అలాగే సులభంగా వ్యాపారం చేయడానికి సౌకర్యాలను అందించేందుకు ఆధార్ వినియోగాన్ని విస్తరించడానికి సంస్థ మార్గాలను అందిపుచ్చుకుంటుందని అన్నారు.

దీని శాండ్‌బాక్స్ తరహా వాతావరణం స్టార్టప్‌లు, నిపుణులు మరియు కంపెనీలు ఆధార్ వినియోగాన్ని పెంచడానికి ఇన్నోవేషన్ అప్లికేషన్‌లను అన్వేషించడానికి మరియు పరీక్షించడానికి అనుమతిస్తుంది.

ఈ–కేవైసీ స్వీకరణను విస్తరించడం, నివాసితులకు మెరుగైన సర్వీసులను అందించడం కోసం ఆఫ్‌లైన్ ధ్రువీకరణను ప్రాచుర్యం పొందేందుకు, యుఐడీఏఐ అనేక మార్గాల్లో ఆధార్ వినియోగాన్ని విస్తరించడానికి ప్రయత్నిస్తుంది. సుపరిపాలన, సాధికారత మరియు సేవా బట్వాడా యొక్క సాధనంగా ఆధార్ ఉద్భవించింది.

2010లో మొదటి ఆధార్ నంబర్‌ను రూపొందించినప్పటి నుండి, యుఐడీఏఐ 1.35 బిలియన్లకు పైగా ఆధార్‌లను జారీ చేసింది మరియు ఇప్పటివరకు 88 బిలియన్లకు పైగా ప్రామాణీకరణ లావాదేవీలను నిర్వహించింది.

ఈ సంఖ్య ఆధార్ నివాసితుల జీవితాలను ఎలా దగ్గరవుతోంది సూచిస్తుంది.

యుఐడీఏఐ 2010 నుండి నివాసితుల నుండి వచ్చిన అభ్యర్థనలను అనుసరించి 710 మిలియన్లకు పైగా ఆధార్ నవీకరణలను కూడా అమలు చేసింది. డేటా భద్రత మరియు గోప్యత, నిరంతరాయంగా సేవలను అందించడం మరియు కొత్త యుగం సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను చురుగ్గా పరిష్కరించడానికి యుఐడీఏఐ టెక్నాలజీ అప్–గ్రేడేషన్‌లో ముందంజలో ఉంటుంది.

పది సంవత్సరాల కిందట ఆధార్‌ను తీసుకొని, ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ తమ సమాచారాన్ని అప్‌డేట్ చేసుకోని నివాసితులు తమ పత్రాలను అప్‌డేట్ చేసుకోవాలని యుఐడీఏఐ కోరింది.

నివాసితులు సపోర్టివ్ డాక్యుమెంట్లు, (గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువు)ను ఆన్‌లైన్‌లో మైఆధార్ పోర్టల్ ద్వారా లేదా ఆఫ్‌లైన్‌లో సమీపంలోని ఆధార్ కేంద్రాన్ని సందర్శించి అప్‌లోడ్ చేయడం ద్వారా ఆధార్‌లను అప్‌డేట్ చేసుకోవచ్చని యుఐడీఏఐ తెలిపింది.


వెన్నెల సాహితీసంగమం సిద్ధిపేట.

**వెన్నెల సాహితీ సంగమం వార్షికోత్సవం & పురస్కారప్రదాన సభ**

తేది. 22-01-2023, ఆదివారం సా॥ గం॥ 4-00 లకు
వేదిక : ప్రెస్ క్లబ్, సిద్దిపేట.

ఆహ్వానం : **పర్కపెల్లి యాదగిరి**
ప్రధానకార్యదర్శి, వెన్నెల సాహితీ సంగమం

సభాధ్యక్షులు : **వంగర నరసింహారెడ్డి**
అధ్యక్షులు, వెన్నెల సాహితీ సంగమం

ముఖ్య అతిథి : **ఆప్కారి సూర్యప్రకాశ్,** ప్రముఖ కవి
పురస్కార దాత : **మూటకోదూరు కృష్ణమూర్తి**
పురస్కార గ్రహీత : **యార్లగడ్డ రాఘవేంద్రరావు**
("పచ్చికదుపువాసన" కవిత్వ సంపుటి)

ఆత్మీయ అతిథులు : **జీడిపల్లి రాంచందర్‌రావు,** గౌరవ అధ్యక్షులు
**వంగా గాలిరెడ్డి,** గౌరవ సలహాదారు
**మహమూద్‌పాషా,** "
**జి. అశోక్‌రాజు,** "
**రాగిచెట్టు మహేశ్,** "
**కొండి మల్లారెడ్డి,** "

జీవనసాఫల్య పురస్కార గ్రహీతలు :
**కలకుంట్ల జగదయ్య,** (ప్రముఖ కవి)
**పెండెం శ్రీధర్,** కవి, విమర్శకులు

వంగా గాలిరెడ్డి గారి
**"పదహారెడ్ల బండి"**
పుస్తకావిష్కరణ




వందన సమర్పణ : **స్రవంతి మహిపాల్,** ఉపాధ్యక్షులు
వెన్నెల సాహితీ సంగమం

అందరూ ఆహ్వానితులే...

# రోజ్ గార్ మేళాలో భాగంగా 71,000 నియామక లేఖలను వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా అందజేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 21:ప్రభుత్వ విభాగాల లో మరియు సంస్థల లో కొత్త గా నియామకం జరిగిన వ్యక్తుల కు దాదాపు గా 71,000 నియామక లేఖల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా అందించారు. ఉపాధి కల్పన కు అగ్రతాంబూలాన్ని కట్టబెట్టాలి అనేటటువంటి ప్రధాన మంత్రి యొక్క వాగ్దానాన్ని నెరవేర్చే దిశ లో రోజ్ గార్ మేళా ఒక ముందంజ గా ఉంది. ఈ రోజ్ గార్ మేళా ఉపాధి కల్పన ను మరింత గా వృద్ధి చెందింప చేయడం లో ఒక ఉత్ప్రేరకం గా మారగలదని, యువత ను సశక్తం చేసి దేశ నిర్మాణం లో వారి కి ప్రాతినిధ్యం లభించేందుకు సార్థక అవకాశాల ను అందించగలదన్న ఆశలు రేకెత్తుతున్నాయి.

పంజాబ్ నేశనల్ బ్యాంక్ లో ఉద్యోగ నియామక లేఖ ను అందుకొన్న పశ్చిమ బెంగాల్ కు చెందిన సుప్రభ బిశ్వాస్ గారు మొదటగా ప్రధాన మంత్రి తో సంభాషించారు. నియామకం సంబంధి లాంఛనాల ను శీఘ్రం గా పూర్తి చేసి ప్రజల కు సేవ చేసే అవకాశాన్ని ఇచ్చినందుకు ఆమె ప్రధాన మంత్రి కి ధన్యవాదాల ను తెలియ జేశారు. ఆమె చదువుకోవడాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారా అని ఆమె ను ప్రధాన మంత్రి అడిగారు. ఐజిఓటి మాడ్యూల్ తో తన కు ఉన్న అనుబంధాన్ని గురించి ఆమె వివరిస్తూ, ఈ మాడ్యూల్ వల్ల కలిగే ప్రయోజనాన్ని గురించి ప్రధాన మంత్రి దృష్టి కి తీసుకు వచ్చారు. ఉద్యోగ నిర్వహణ లో భాగం గా డిజిటల్ లావాదేవీల ను ప్రోత్సహిస్తున్నారా అని కూడా ఆమె ను శ్రీ నరేంద్ర మోదీ అడిగారు. అమ్మాయిలు ప్రతి ఒక్క రంగం లో ముందంజలు వేస్తుండడం పట్ల ప్రధాన మంత్రి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఎన్ఐటి శ్రీనగర్ లో ఓ జూనియర్ అసిస్టెంట్ గా జమ్ము, కశ్మీర్ లోని శ్రీనగర్ కు చెందిన శ్రీ ఫైజల్ శౌకత్ శాహ్ కు నియామకం లభించింది. ఆయన ప్రధాన మంత్రి తో మాట్లాడుతూ, తమ కుటుంబం లో ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని దక్కించుకొన్న మొదటి సభ్యుడి ని తానే అనే సంగతి ని తెలియ జేశారు. ఆయన కు ఉద్యోగం రావడం ఆయన తోటివారి మీద చూపించినటువంటి ప్రభావాన్ని గురించి ప్రధాన మంత్రి వాకబు చేశారు. ఒక ప్రభుత్వ ఉద్యోగం లో చేరాలి అనేటటువంటి ప్రేరణ ను తన స్నేహితులు పొందారని శ్రీ ఫైజల్ ప్రధాన మంత్రి కి చెప్పారు. ఐజిఓటి మాడ్యూల్ వల్ల కలిగే ప్రయోజనాల ను గురించి కూడా శ్రీ ఫైజల్ తెలియ జేశారు. ఫైజల్ వంటి యువ ప్రతినిధుల ద్వారా జమ్ము, కశ్మీర్ కొత్త శిఖరాల ను చేరుకోగలుగుతుందని తాను నమ్ముతున్నట్లు ప్రధాన మంత్రి పేర్కొన్నారు. మీరు విషయాల ను నేర్చుకొంటూ ఉండడాన్ని కొనసాగించండి అని యువ ఉద్యోగి కి ఆయన సూచించారు.

మణిపుర్ కు చెందిన వహ్నిచోంగ్ ఎఐఐఎమ్ఎస్ గువాహాటి లో ఒక నర్సింగ్ ఆఫీసర్ గా తన నియామక లేఖ ను అందుకొన్నారు. దేశ ఈశాన్య ప్రాంతం లో ఆరోగ్య రంగం లో పని చేయాలి అనేది తన స్వప్నం అని ఆమె అన్నారు. ఆమె కుటుంబం లో కూడాను ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందినటువంటి ప్రథమ వ్యక్తి వహ్నిచోంగ్ యే. ఎంపిక ప్రక్రియ లో ఆమె ఏవైనా అడ్డంకుల ను ఎదుర్కొన్నారా అంటూ ప్రధాన మంత్రి అడిగారు. ఆమె కు ఎదురైన అనుభవం గురించి కూడా వెల్లడించవలసింది అని ఆయన అన్నారు. ఆమె తాను కూడా మరిన్ని విషయాల ను నేర్చుకోవాలని అనుకొంటున్నట్లు తెలియ జేశారు. పని ప్రదేశం లో ఎలా ప్రవర్తించాలో అనేది గుర్తెరగడం తో పాటు లైంగిక వేధింపుల కు సంబంధించిన నియమావళి ని గురించి తాను తెలుసుకోవాలనుకొంటున్న సంగతి ని ఆమె ప్రస్తావించారు.

దేశ ఈశాన్య ప్రాంతం లో నియామకాన్ని ఆమె సాధించినందుకు గాను ప్రధాన మంత్రి ఆమె కు అభినందనల ను తెలియజేసి, ఆ ప్రాంతం అభివృద్ధి కి ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదని చెప్పారు.

ఇండియన్ ఈస్టర్న్ రైల్ వేస్ లో ఓ జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాని కి సంబంధించిన నియామక లేఖ ను బిహార్ కు చెందిన ఒక దివ్యాంగుడు శ్రీ రాజు కుమార్ అందుకొన్నారు. శ్రీ రాజు తన జీవన యాత్ర గురించి క్లుప్తం గా వివరించడం తో పాటు తాను మరింత ముందుకు పోవాలనుకొంటున్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యుల వద్ద నుండి, తన సహచరుల వద్ద నుండి తాను అందుకొన్న సమర్థన ను గురించి కూడా ఆయన వివరించారు. కర్మయోగి ప్రారంభ్ కోర్సు కు సంబంధించి తాను ఇప్పటికే కొంత పురోగతి ని సాధించినట్లు, స్ట్రెస్ మేనేజ్ మెంట్ కు, కోడ్ ఆఫ్ కాండక్ట్ కు సంబంధించిన అంశాల లో తనకు అమిత ప్రయోజనం సిద్ధించినట్లు శ్రీ రాజు వివరించారు. యుపిఎస్ సి నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ ను తాను రాయాలనుకొంటున్నట్లు ప్రధాన మంత్రి కి ఆయన తెలియ జేశారు. ఆయన జీవన యాత్ర లో రాణించాలి అంటూ ఆయన కు ప్రధాన మంత్రి శుభాకాంక్షల ను తెలియ జేశారు.

కోల్ ఇండియా లిమిటెడ్ లో ఒక మేనేజ్ మెంట్ ట్రైనీ గా ఉద్యోగ నియామక లేఖ ను తెలంగాణ కు చెందిన శ్రీ కన్నామల వంశీ కృష్ణ అందుకొన్నారు. శ్రీ వంశీ కృష్ణ తల్లితండ్రులు పడ్డ కష్టాల ను గురించి మరియు వారి యొక్క కఠోర శ్రమ ను గురించి ప్రధాన మంత్రి తెలుసుకొన్నారు. దీనితో పాటుగా శ్రీ వంశీ కృష్ణ ఇంతవరకు సాగిన తన జీవన యాత్ర ను గురించి ఒక సారి గుర్తు చేసుకొంటూ రోజ్ గార్ మేళా నిర్వహణకు గాను ప్రధాన మంత్రి కి ధన్యవాదాల ను తెలియ జేశారు. ఐజిఓటి మాడ్యూల్ మొబైల్ ఫోన్ లలో అందుబాటు లో ఉన్నందువల్ల చాలా ఉపయోగకరం గా ఉంది అని కూడా శ్రీ వంశీ కృష్ణ చెప్పారు. ఆయన కు భావి జీవనం చక్క గా సాగాలి అని శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తూ, ఆయన వృత్తి జీవనం లో మరిన్ని విషయాల ను నేర్చుకొంటూ ఉంటారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, 2023 వ సంవత్సరం లో ఇది ఒకటో రోజ్ గార్ మేళా అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ ఉద్యోగం తాలూకు విలువైన బహుమతి ని 71,000 కుటుంబాల ను అందిస్తోందని ఆయన అన్నారు. కొత్త గా నియామకం జరిగిన వారి ని ప్రధాన మంత్రి అభినందిస్తూ, ఈ ఉద్యోగ అవకాశాలు వారి కి ఒక కొత్త ఆశా కిరణం గా నిలవడమే కాకుండా కోట్ల కొద్దీ కుటుంబాల కు సంతోషాన్ని కూడా ఇస్తాయన్నారు. ఎన్ డిఎ పాలన లో ఉన్న రాష్ట్రాల లో మరియు కేంద్రపాలిత ప్రాంతాల లో రోజ్ గార్ మేళాల ను క్రమం తప్పక నిర్వహించడం జరుగుతోందని, కాబట్టి రాబోయే రోజుల లో లక్షల కొద్దీ కొత్త కుటుంబాలు ప్రభుత్వ కొలువుల తాలూకు అవకాశాల ను అందుకొంటాయని ప్రధాన మంత్రి అన్నారు. అసమ్ ప్రభుత్వం నిన్నటి రోజు న ఒక రోజ్ గార్ మేళా ను నిర్వహించిందని, మధ్య ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర మరియు ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు ఈ కార్యక్రమాన్ని అతి త్వరలో ఏర్పాటు చేయనున్నాయని ఆయన వెల్లడించారు. "క్రమం తప్పకుండా రోజ్ గార్ మేళాల ను ఏర్పాటు చేయడం అనేది ఈ ప్రభుత్వం యొక్క ముద్ర గా మారిపోయింది. ఈ ప్రభుత్వం తీసుకొన్న సంకల్పం ఏదైననప్పటికీ దాని ని ఆచరణ లోకి తీసుకు రావడం జరుగుతుంది అని ఈ ఈ మేళా ల నిర్వహణ చాటి చెప్తోంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

కొత్త గా నియామకం జరిగిన వ్యక్తుల ముఖాల లో సంతోషాన్ని మరియు సంతృప్తి ని తాను స్పష్టం గా చూడగలుగుతున్నానని; అంతేకాకుండా, ఈ అభ్యర్థుల లో చాలా మంది సామాన్య నేపథ్యాల నుండి వచ్చిన వారేనని, అంతేకాక వారి యొక్క కుటుంబాల లో వెనుకటి అయిదు తరాల లో ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించిన మొదటి వ్యక్తులంటూ ఎంతో మంది కూడా ఉన్నారు అని ప్రధాన మంత్రి అన్నారు. ఇది ఒక ప్రభుత్వ నౌకరీ ని చేజిక్కించుకోవడాని కంటే మిన్న అయినటువంటి విషయం అని ప్రధాన మంత్రి అన్నారు. పారదర్శకమైనటువంటి మరియు స్పష్టమైనటువంటి భర్తీ ప్రక్రియ ద్వారా అభ్యర్థుల యోగ్యత కు గౌరవం లభించినందుకు కూడాను వారు ఆనందం గా ఉన్నారు అని ఆయన అన్నారు. "నియామకం ప్రక్రియ లో పెద్ద ఎత్తున చోటు చేసుకొన్న మార్పు ను మీరు తప్పక గమనించే ఉంటారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల నియామకం ప్రక్రియ మునుపటితో పోలిస్తే మరింత సరళం, కాలబద్ధం అయింది" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

ప్రస్తుతం నియామకం సంబంధి ప్రక్రియ లో పారదర్శకత్వం మరియు వేగం అనేవి ఇప్పటి ప్రభుత్వ పనితీరు లో ప్రతి ఒక్క అంశాని కి నిదర్శనం గా నిలుస్తున్నాయని ప్రధాన మంత్రి అన్నారు. నియమిత రీతి న జరగవలసిన పదోన్నతుల లో కూడాను వివాదాల లో చిక్కుకొన్నటువంటి మరియు జాప్యం బారిన పడ్డ టువంటి కాలం అంటూ ఒకటి ఉండింది అని శ్రీ నరేంద్ర మోదీ గుర్తు కు తెచ్చారు. అటువంటి సమస్యల ను ఈ ప్రభుత్వం పరిష్కరించి, మరి ఒక పారదర్శకమైన ప్రక్రియ కు పూచీపడింది అని ఆయన అన్నారు. "పారదర్శకమైనటువంటి నియామకం మరియు పదోన్నతి అనేవి యువతీ యువకుల లో ఒక భరోసా ను అంకురింప చేస్తాయి" అని ఆయన అన్నారు.

ఈ రోజు న నియామక లేఖల ను అందుకొన్న వ్యక్తుల కు ఇది ఒక కొత్త ప్రయాణాన్ని మొదలు పెట్టడం వంటిది అని ప్రధాన మంత్రి నొక్కి చెప్తూ, ప్రభుత్వ యంత్రాంగం లో ఒక భాగం కావడం ద్వారా దేశం యొక్క అభివృద్ధి ప్రస్థానం లో వారి తోడ్పాటు మరియు వారి భాగస్వామ్యం ఎటువంటిది కాగలదో ఆయన నొక్కిచెప్పారు. కొత్త గా నియమితులు అయిన వారి లో చాలా మంది ప్రభుత్వం యొక్క ప్రత్యక్ష ప్రతినిధులు గా సాధారణ ప్రజానీకం తో మమేకం అవుతారని, వారు వారివైన సొంత పద్ధతుల లో ఒక ప్రభావాన్ని ఏర్పరచ గలుగుతారని ఆయన అన్నారు. వినియోగదారుడు ఎప్పటికీ సరి అయిన వ్యక్తే అనేది వ్యాపార జగతి లోను, పరిశ్రమ లోను ప్రసిద్ధి చెందిన నానుడి అని ప్రధాన మంత్రి తెలుపుతూ, పరిపాలన లో సైతం 'పౌరుడు ఎప్పటికీ సరి అయిన వ్యక్తి' అనే ఒక మంత్రాన్ని అమలు లోకి తీసుకు రావాలి అని వ్యాఖ్యానించారు. "ఇది సేవ భావన ను ప్రోది చేస్తుంది. అంతేకాదు, ఆ యొక్క భావన ను బలపరుస్తుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఎవరైనా ఒక వ్యక్తి ప్రభుత్వం లో నియామకాన్ని పొందారు అంటే గనుక, అప్పుడు దానిని ప్రభుత్వ సేవ గా పేర్కొంటారే తప్ప అది ఒక ఉద్యోగం గా ఎంచరు అని ప్రధాన మంత్రి చెప్పారు. 140 కోట్ల మంది భారతీయ పౌరుల కు సేవ చేయడం ద్వారా లభించేటటువంటి ఆనందాన్ని గురించి కూడా ఆయన ప్రముఖం గా ప్రస్తావిస్తూ, ఇది ప్రజల పై ఒక సానుకూల ప్రభావాన్ని ప్రసరింప చేస్తుంది అన్నారు.

ఐజిఓటి కర్మయోగి ప్లాట్ ఫార్మ్ ద్వారా అందుబాటు లో ఉన్న ఆన్ లైన్ కోర్సుల ను అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు అనుసరించడాన్ని గురించి ప్రధాన మంత్రి చెప్తూ, ఆధికారిక శిక్షణ కు అదనం గా ఈ వేదిక లో వ్యక్తిగత పురోగతి కి ఎన్నో కోర్సు లు లభిస్తున్నాయి అన్నారు. సాంకేతిక విజ్ఞానం ద్వారా స్వయం గా నేర్చుకోవడం అనేది నేటి తరాని కి లభించిన ఒక అవకాశం అని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి తన సొంత ఉదాహరణ ను చెప్తూ, తాను తన లోపలి విద్యార్థి ని ఎన్నడు మరణించనీయ లేదని తెలిపారు. "మనకు మనమే నేర్చుకోవాలి అనేటటువంటి వైఖరి నేర్చుకొనే వ్యక్తి యొక్క సామర్థ్యాల ను మెరుగు పరుస్తుంది; అంతేకాకుండా, ఈ మార్గం లో భారతదేశం యొక్క శక్తియుక్తులు కూడా పటిష్టం అవుతాయి" అని ఆయన అన్నారు.

'త్వరిత గతి న పరివర్తన చెందుతున్న భారతదేశం లో ఉద్యోగ అవకాశాల తో పాటు స్వతంత్రోపాధి అవకాశాలు కూడా నిరంతరాయం గా పెరుగు పడుతున్నాయి. స్వతంత్రోపాధి అవకాశాలు భారీ ఎత్తున విస్తరించడానికి శీఘ్ర వృద్ధి బాట ను పరుస్తుంది. ప్రస్తుతం ఈ పరిణామానికి సాక్షీ భూతం గా భారతదేశం ఉంది" అని శ్రీ నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.

దేశం లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కి ఒక సమగ్రమైన దృక్పథాన్ని కలిగి ఉంటూ, గత ఎనిమిది సంవత్సరాల లో లక్షల కొద్దీ ఉద్యోగ అవకాశాల ను సృష్టించడం జరిగిందని ప్రధాన మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాల రంగం లో ఒక వంద లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి ని ఒక ఉదాహరణ గా ఆయన చెప్తూ, నూతనం గా నిర్మించిన రహదారి తో, రైలు మార్గం తో ఏదైనా ప్రదేశం జతపడిందా అంటే గనక ఆయా దోవల లో ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి అని స్పష్టం చేశారు. కొత్త రహదారుల వెంబడి కొత్త బజారు లు వెలుస్తాయి. మరి అవి వ్యవసాయ క్షేత్రం నుండి ఆహార ధాన్యాల రవాణా ను ఎంతో సులభతరం గా మార్చివేస్తూ, పర్యటన రంగాని కి కూడాను ఊతాన్ని అందిస్తాయి అని ప్రధాన మంత్రి అన్నారు. "ఈ అవకాశాలు అన్నీ కూడా ఉపాధి కి దన్ను గా నిలుస్తాయి" అని ఆయన అన్నారు.

ప్రతి గ్రామాని కి బ్రాడ్ బాండ్ కనెక్టివిటీ ని సమకూర్చే భారత్-నెట్ ప్రాజెక్టు ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఈ కనెక్టివిటీ సాకారం అయినప్పుడు ఉపాధి తాలూకు నూతన అవకాశాలు అందివస్తాయి అని పేర్కొన్నారు. సాంకేతిక పరం గా చూసినప్పుడు ఏమంత పరిజ్ఞానం లేని వారు సైతం దీని యొక్క లాభాల ను తెలుసుకోగలుగుతారు అని ఆయన అన్నారు. ఇది పల్లెల లో ఆన్ లైన్ సర్వీసుల ను అందించడం ద్వారా నవ పారిశ్రామికత్వం తాలూకు ఒక కొత్త తలుపు ను తెరచింది అని ఆయన అన్నారు. రెండో అంచె నగరాల లో, మూడో అంచె నగరాల లో స్టార్ట్-అప్ ముఖచిత్రం విస్తృతం కావడాన్ని గురించి శ్రీ నరేంద్ర మోదీ చెప్తూ, ఈ సాఫల్యం ప్రపంచం లో యువత కు ఒక కొత్త గుర్తింపు ను తెచ్చిపెట్టిందన్నారు.

నియామకాలు జరిగిన వ్యక్తుల యొక్క జీవన యాత్ర మరియు వారి ప్రయాసల ను ప్రధాన మంత్రి కొనియాడుతూ, దేశ ప్రజల కు సేవ చేసే అవకాశాన్ని పొందినందుకు వారి కి అభినందనల ను తెలియ జేశారు. వారి ని ఇక్కడ కు తీసుకు వచ్చిన సంగతి ఏది అన్నదానిని వారు జ్ఞాపకం పెట్టుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాదు, వారు నేర్చుకోవడాన్ని కొనసాగిస్తూ ఉండాలని, ప్రజల కు సేవల ను అందిస్తూనే ఉండాలని ఆయన సూచించారు. "ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం మీరు నేర్చుకొంటూ ఉండవలసిందే, అంతేకాకుండా మిమ్మల్ని మీరు దక్షులు గా తీర్చిదిద్దుకోవలసిందే" అని చెప్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ఉపాధి కల్పన కు అత్యున్నత ప్రాధాన్యాన్ని కట్టబెట్టాలన్న ప్రధాన మంత్రి వాగ్దానాన్ని నెరవేర్చే దిశ లో వేసిన ఒక అడుగు గా రోజ్ గార్ మేళా ఉంది. ఉపాధి కల్పన ను పెంపొందింప చేయడం లో ఒక ఉత్ప్రేరకం గా ఈ రోజ్ గార్ మేళా పని చేయగలదన్న ఆశ ఉంది. అంతేకాక యువత కు ఉపాధి కల్పన అవకాశాల ను మరియు దేశ నిర్మాణం లో ప్రాతినిధ్యం ల తాలూకు అవకాశాల ను ఈ మేళా అందించను ంది.దేశం లోని వివిధ ప్రాంతాల నుండి ఎంపిక అయిన వారు భారత ప్రభుత్వం లో జూనియర్ ఇంజినీర్స్ , లోకో పైలట్స్ , టెక్నీశియన్స్, ఇన్ స్పెక్టర్, సబ్ ఇన్ స్పెక్టర్స్, కానిస్టేబుల్ , స్టెనోగ్రాఫర్, జూనియర్ అకౌంటెంట్, గ్రామీణ్ డాక్ సేవక్, ఇన్ కమ్ టాక్స్ ఇన్ స్పెక్టర్, టీచర్, నర్స్, డాక్టర్, సోశల్ సెక్యూరిటి ఆఫీసర్, పిఎ, ఎంటిఎస్ మొదలైన వేరు వేరు పదవుల లో/ఉద్యోగాల లో చేరనున్నారు.

ఉద్యోగాల లోకి ఈ మధ్యే చేర్చుకొన్న అధికారులు కర్మయోగి ప్రారంభ్ మాడ్యూల్ నుండి ఏయే విషయాల ను నేర్చుకొన్నారో కూడా ఈ రోజ్ గార్ కార్యక్రమం లో వెల్లడించేందుకు ఆస్కారం ఉంది. వివిధ ప్రభుత్వ విభాగాల లో కొత్త గా నియామకం జరిగిన వారందరి కి ఆన్ లైన్ మాధ్యమం ద్వారా ఓరియంటేశన్ కోర్సు ను బోధించేందుకు రూపొందించిందే కర్మయోగి ప్రారంభ్ మాడ్యూల్.

# టీటీడి హిందూ ధర్మ సలహాదారుగా చాగంటి నియామకం

తిరుపతి, జనవరి 21:తిరుమల తిరుపతి దేవస్థానముల (టీటీడీ) ధర్మ ప్రచార కార్యక్రమాల సలహాదారుగా ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నియమితులు కానున్నారు. తిరుపతి లోని పద్మావతి అతిథిగృహంలో శుక్రవారం సాయంత్రం చైర్మన్ వై వీ సుబ్బారెడ్డి, ఈ ఓ ధర్మారెడ్డి నేతృత్వంలో జరిగిన టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సమీక్ష సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు.

ఇవి కాక హిందూ ధర్మ ప్రచారం కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో నిర్వహిండానికి ప్రణాళికలు రూపొందించాలని కూడా సమావేశం తీర్మానించింది. ఈ సమావేశం లో పాలకవర్గ సభ్యులు విశ్వనాథ్, మల్లీశ్వరి, రాములు, జె ఈ ఓ సదా భార్గవి, ఎస్వీబీసి చైర్మన్ డాక్టర్ సాయికృష్ణ యాచేంద్ర, సీఈ ఓ షణ్ముఖ్ కుమార్, టీ టీ డి కి చెందిన వివిధ ప్రాజెక్టల ప్రత్యేక అధికారి విజయ లక్ష్మి, ఇతర సభ్యులు పాల్గొన్నారు

# రష్యా టు గోవా విమానానికి బాంబు బెదిరింపు..

పనాజీ, జనవరి 21:రష్యాలోని పర్మ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి గోవాకు బయలుదేరి విమానానికి బెదిరింపు కాల్ వచ్చింది. ఈ నేపథ్యంలో అజూర్ ఎయిర్ సంస్థకు చెందిన ఆ విమానాన్ని అత్యవసరంగా ఉజ్బెకిస్తాన్‌కు డైవర్ట్ చేశారు. ఆ విమానంలో 238 మంది ప్రయాణికులు ఉన్నారు. దాంట్లో ఇద్దరు శిశువులు ఉన్నట్లు తెలుస్తోంది. విమానం సిబ్బంది ఏడు మంది ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

వాస్తవానికి ఆ చార్టెడ్ ఫ్లైయిట్ గోవాలోని డబోలిన్ విమానాశ్రయంలో తెల్లవారుజామున 4.15 నిమిషాలకు ల్యాండ్ కావాల్సి ఉంది. కానీ భారతీయ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించకముందే దాన్ని ఉజ్బెకిస్తాన్‌కు దారి మళ్లించారు. విమానంలో బాంబు ఉన్నట్లు రాత్రి 12.30 నిమిషాలకు గోవా ఎయిర్ పోర్ట్‌కు మెయిల్ వచ్చింది. దీంతో ఆ విమానాన్ని దారి మళ్లించే నిర్ణయం తీసుకున్నారు.ండు వారాల క్రితం మాస్కో నుంచి గోవాకు వస్తున్న ఓ విమానాన్ని అత్యవసరంగా గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ల్యాండ్ చేసిన విషయం తెలిసిందే. బాంబు బెదిరింపు రావడం వల్లే ఆ విమానాన్ని దించారు.

# ప్రయాణికులకు ఎయిర్ ఇండియా 'గణతంత్ర' ఆఫర్..



న్యూఢిల్లీ, జనవరి 21:గణతంత్ర దినోత్సవం సందర్భంగా విమాన ప్రయాణికులకు ఎయిర్ ఇండియా టిక్కెట్ల ధరలపై డిస్కౌంట్లు ప్రకటించింది. దేశీయంగా వివిధ నగరాలు, పట్టణాల మధ్య తిరిగే విమాన సర్వీసుల్లో ప్రయాణించే వారికి ఈ డిస్కౌంట్లు వర్తిస్తాయి. ఆయా విమాన సర్వీసుల్లో ఈ ఆఫర్ లిమిటెడ్ సీట్లకు మాత్రమే వర్తిస్తుందని ఎయిర్ ఇండియా తన అఫిషియల్ వెబ్ సైట్ లో వెల్లడించింది. సెలెక్ట్ చేసిన 49 రూట్లలో ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకున్న వారికి ప్రాధాన్యం లభిస్తుందని తెలిపింది.

ఈ నెల 21 నుంచి 23 వరకు టిక్కెట్లు బుక్ చేసుకున్నవారికి ఈ డిస్కౌంట్ లభిస్తుందని ఎయిర్ ఇండియా వివరించింది. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎప్పుడైనా ప్రయాణించవచ్చునని తెలిపింది.

ఆసక్తి గల ప్రయాణికులు.. ఎయిర్ ఇండియా సిటీ ఆఫీస్, ఎయిర్ పోర్ట్ ఆఫీస్, వెబ్ సైట్లు, మొబైల్ యాప్స్, ట్రావెల్ ఏజెన్సీల ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. ఎయిర్ ఇండియా టికెట్ ధరలు రూ.1075 నుంచి మొదలవుతాయని పేర్కొంది.

ఢిల్లీ నుంచి ముంబైకి రూ.5075, చెన్నై టూ ఢిల్లీ రూ.5895, బెంగళూరు నుంచి ముంబైకి రూ.2319, ఢిల్లీ టూ ఉదయ్ పూర్ రూ.3680, ఢిల్లీ నుంచి గోవాకు రూ.5656, ఢిల్లీ టూ పోర్ట్ బ్లయర్ రూ.8690, ఢిల్లీ నుంచి శ్రీనగర్ రూ.3730, అహ్మదాబాద్ టూ ముంబైకి రూ.1806, గోవా నుంచి ముంబైకి రూ.2830, దిమాపూర్ టూ గువాహాటికి రూ.1783లకు డిస్కౌంట్ పై టిక్కెట్లు లభిస్తాయని ఎయిర్ ఇండియా తెలిపింది.

# 2022-23 సంవత్సరానికి వార్షిక పనితీరు లక్ష్యాన్ని నిర్దేశిస్తూ ఎంఎన్ఆర్ఈతో అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 21:సీనియర్ అధికారుల సమక్షంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేస్తున్న ఎంఎన్ఆర్ఈ కార్యదర్శి శ్రీ భూపిందర్ సింగ్ భల్లా, ఐఆర్ఈడీఏ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రదీప్ కుమార్ దాస్



2022-23 సంవత్సరానికి వార్షిక లక్ష్యాన్ని నిర్దేశిస్తూ నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ)తో భారత పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ఎంఎన్ఆర్ఈ) అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. సీనియర్ అధికారుల సమక్షంలో అవగాహన ఒప్పందంపై ఎంఎన్ఆర్ఈ కార్యదర్శి శ్రీ భూపిందర్ సింగ్ భల్లా, ఐఆర్ఈడీఏ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ప్రదీప్ కుమార్ దాస్సంతకాలు చేశారు.

కార్యకలాపాల ద్వారా 3,361 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఈ మొత్తం గత ఏడాది ఆర్జించిన ఆదాయం కంటే 18% ఎక్కువ. నికర విలువపై రాబడి, మూలధనంపై రాబడి, మొత్తం రుణాలకు ఎన్ పి ఏ, ఆస్తుల టర్నోవర్ నిష్పత్తి, ప్రతి షేరుకు సంపాదన మొదలైన వివిధ పనితీరు సంబంధిత కీలక ప్రమాణాలు కూడా ప్రభుత్వం నిర్దేశించింది.

గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఐఆర్ఈడీఏ మెరుగైన పనితీరు కనబరిచిందని శ్రీ ప్రదీప్ కుమార్ దాస్ తెలిపారు.2022-23 లక్ష్యాలు సాధించడానికి ఐఆర్ఈడీఏ సిద్ధంగా ఉందని తెలిపారు. 2021-22 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే 2022-23 ఆర్థిక సంవత్సరం 2వ త్రైమాసికంలో పన్ను తర్వాత లాభంలో సంస్థ 67% వృద్ధిని నమోదు చేసింది. 2021-22 ఆర్థిక సంవత్సరం తో పోల్చి చూస్తే 2వ త్రైమాసికంలో నికర నిరర్థక ఆస్తులు 4.87% నుంచి 2.72%కి తగ్గాయి.

2021-22 ఆర్థిక సంవత్సరానికి కుదుర్చుకున్న అవగాహన ఒప్పందానికి 96.54 మార్కులు సాధించి ఐఆర్ఈడీఏ మెరుగైన పనితీరు ప్రదర్శించింది. ఐఆర్ఈడీఏ ఇంతవరకు 3,068 పైగా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్ట్‌లకు 1,41,622 కోట్ల రూపాయల విలువ చేసే రుణాలు ఆమోదించింది. ఆమోదించిన రుణాల్లో 90,037 కోట్ల రూపాయలను పంపిణీ చేసింది.ఐఆర్ఈడీఏ అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల దేశంలో పునరుత్పాదక శక్తి సామర్థ్యం 19,502 మెగావాట్ల వరకు పెరిగింది.

# రైతులు, గిరిజనులు మరియు పంటలపై ఏనుగుల దాడులను తగ్గించడం లక్ష్యంగా కే వీ ఐ సీ రీ హాబ్ ప్రాజెక్ట్ హనీ మిషన్ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 21:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హనీ మిషన్ కార్యక్రమం ద్వారా రీ హాబ్ ప్రాజెక్ట్ కింద కర్ణాటకలోని దక్షిణ కన్నడలోని సులియాలో శిక్షణ పొందిన లబ్దిదారులకు తేనెటీగల కాలనీలు, తేనెటీగల పెంపకం పరికరాలు మరియు 200 తేనెటీగ పెట్టెలను కేవీఐసీ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ పంపిణీ చేశారు.

ప్రాజెక్ట్ రీ-హాబ్ కింద, ఏనుగులు మానవ నివాసాలలోకి ప్రవేశించడాన్ని నిరోధించడానికి తేనెటీగ పెట్టెలను ఏనుగుల మార్గంలో ఏర్పాటు చేయడం ద్వారా ''తేనెటీగ-కంచెలు'' సృష్టించబడతాయి. పెట్టెలు తాడు తో అనుసంధానించబడి ఉంటాయి, తద్వారా ఏనుగులు పొలాల గుండా వెళ్ళడానికి ప్రయత్నించినప్పుడు, తాడు తగలడం లేదా లాగడం వల్ల తేనెటీగలు ఏనుగు సమూహాలపై గుంపులుగా దాడి చేసి వాటిని మరింత ముందుకు కదలకుండా చేస్తాయి.

ఇవి ఏనుగులకు ఎటువంటి హాని కలిగించకుండా మానవ-అడవి మృగాల ఘర్షణలను తగ్గించడానికి తక్కువ ఖర్చుతో కూడుకున్న మార్గం. తేనెటీగలు ఏనుగుల తొండం మరియు కళ్ల యొక్క సున్నితమైన లోపలి భాగాన్ని కొరుకుతాయనే భయం వల్ల తేనెటీగ సమూహాలకు ఏనుగులు భయపడతాయని శాస్త్రీయంగా నిరూపణ అయ్యింది. తేనెటీగల సామూహిక దాడి అలజడి సందడి ఏనుగులను చికాకుపెడుతుంది, ఇది వాటిని ఏనుగులను వెనుతిరిగి పోయేలా చేస్తుంది.

ఈ సందర్భంగా శ్రీ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ పొలాల్లో ఏనుగుల చొరబాట్లను అడ్డుకోవడంలో, వాటిని వెనుతిరిగి పోయేలా చేయడంలో తేనెటీగలు రైతులకు సహకరిస్తున్నాయని గమనించారు. కే వీ ఐ సీ చొరవ తీసుకుని, కొడగు జిల్లా పొన్నంపేట లోని కాలేజ్ ఆఫ్ ఫారెస్ట్రీ సాంకేతిక సహాయంతో పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది వీటి ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. అందువల్ల, కర్ణాటకతో పాటు అస్సాం, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఉత్తరాఖండ్ వంటి మోస్ట్ వాంటెడ్ రాష్ట్రాలలో ఇటువంటి 6 ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయి.

రీ హాబ్ కింద రైతులలకు తేనెటీగల పెంపకంలో శిక్షణ ఇస్తారు, ప్రతి రైతుకు 10 తేనెటీగ పెట్టెలు సరఫరా చేస్తారు వీటిని ఏనుగు కారిడార్‌లలో అమర్చుతారు కాబట్టి ఏనుగులు వ్యవసాయ క్షేత్రానికి చేరుకోకుండా నిరోధించడానికి ఏనుగు కారిడార్‌లో తేనెటీగ పెట్టెలు మరియు తేనెటీగ దద్దుర్లు ఉంచబడతాయి. ఈ పైలట్ ప్రాజెక్ట్ పొన్నంపేటలో చాలా మంచి ఫలితాలను చూపించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తేనె దిగుబడి వస్తుంది దానితో పాటు మెరుగైన పరపరాగ సంపర్కం కారణంగా వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదల కి కూడా సహాయపడిందని ఆయన తెలియజేశారు.

ఈ పథకం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం రైతులు ప్రయోజనం పొందాలని చైర్మన్, కే వీ ఐ సీ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే వీ ఐ సీ - పీ ఎం ఈ జీ పి స్కీమ్ గురించిన వివరాలను కూడా పంచుకున్నారు, ఈ ప్రధానమంత్రి పథకం రుణ పరిమితిని రూ. 25.00 లక్షల నుండి రూ. 50.00కి పెంచింది మరియు మహిళలు మరియు గ్రామీణ యువతను ఈ పథకాన్ని చేపట్టేలా ప్రోత్సహించింది.

# ఐసిజిఎస్ శౌర్య, రాజ్‌వీర్ నౌకలు విదేశాలలో మోహరింపు

న్యూఢిల్లీ, జనవరి 21:భారత, బాంగ్లాదేశ్ కోస్టగార్ (బిసిజి - తీర రక్షక దళం) మధ్య కుదిరిన అవగాహనా ఒప్పందం (ఎంఒయు) లోని అంశాల కింద సహకార ఒప్పందాలు, అంతర్ కార్యాచరణను పెంచేందుకు 13 నుంచి 19 జనవరి 2023 వరకు బాంగ్లాదేశ్‌లోని చత్తోగ్రామ్‌కు భారతీయ కోస్ట్‌గార్డ్ నౌకలు ఐసిజిఎస్ శౌర్య, రాజ్‌వీర్‌లు ఆరు రోజుల పర్యటనకు వెళ్లాయి. ఈ ప్రాంతంలో భద్రమైన, సురక్షితమైన, స్వచ్ఛమైన సముద్రాన్ని హామీ ఇచ్చేందుకు గత కొన్నేళ్ళలో ఎన్నోరకాలుగా బిసిజితో పెరిగిన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రాముఖ్యత. పర్యటన సందర్భంగా బిసిజికి చెందిన వివిధ సీనియర్ అధికారులు, సిబ్బందితో ఫలవంతమైన చర్చలు జెస్తవారు, నావికుల భద్రత, సంక్షేమం అన్నవి మరింత పెంచాయి. పర్యటన సందర్భంగా, భారతీయ కోస్ట్‌గార్డ్ కు చెందిన కాలుష్య పరతిస్పందన బృందాలు 20మంది బిసిజి సిబ్బంది కోసం బాంగ్లాదేశ్‌లో తొలిసారి కాలుష్య ప్రతిస్పందనపై ఐదురోజుల అంతర్జాతీయ సముద్ర సంబంధ సంస్థ లెవెల్ 1 కోర్సును నిర్వహించింది. దీనితోపాటుగా, బిసిజి సిబ్బందికి ఐసిజిఎస్ నౌకలు శౌర్య, రాజ్‌వీర్‌లపై పిఆర్ పరకరాల కార్యకలాపాలపై శిక్షను కూడా అందించారు. పర్యటన సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, సోదాలు, రక్షణ రంగంలో ప్రామాణిక కార్యాచరణ విధానాలు (ఎస్ఒపి)లను ధృవీకరించడానికి బిసిజి నౌకలతో కలిసి సముద్రంలో ఉమ్మడి విన్యాసాలు నిర్వహించారు. సీనియర్ అధికారులు, ట్రైనీలు ప్రదర్శించిన తీవ్ర ఆసక్తి,, ఉత్సాహం ఈ ప్రాంతంలో ఆయా ప్రభుత్వాలు చేపట్టిన సముద్ర పర్యావరణ పరిరక్షణ చొరవలను తప్పనిసరిగా తోడ్పడతాయి.


'మానవత' ఆహ్వానం

22-01-2023 ఆదివారం ఉదయం కచ్చితంగా 10.30 కు అనంతపురం ఎన్.జి.వో. హోమ్ లో

3 సంవత్సరాల కాల వ్యవధిలో 11 పుస్తకాలు వ్రాసి, ప్రచురించిన

తరిమెల అమరనాథ్‌రెడ్డి గారి రచనలపై సమీక్ష & మేరా భారత్ మహాన్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం

అధ్యక్షత
ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి గారు
జనరల్ కౌన్సిల్ సభ్యులు, కేంద్ర సాహిత్య అకాడమి (ఆం.ప్ర.)

ఆత్మీయ అతిథులు
శ్రీమతి ఆర్. శశికళ గారు, ప్రముఖ కవయిత్రి, విరసం

శ్రీ వేలూరు జయచంద్ర గారు
టీచర్, రాధా స్కూల్ ఆఫ్ లర్నింగ్




ఆవిష్కర్త
శ్రీ జెన్నె గణేష్ గారు, O+
రక్తదాత, అనంతపురం

సమీక్షకులు
డాక్టర్ బావికాటి రాఘవేంద్ర గారు
ప్రముఖ కవి, 'అస్తిత్వయుద్ధ' యోధుడు

ఆహ్వానం
కె. సలీం మాలిక్, కో-కన్వీనర్, మానవత

వందన సమర్పణ
నవీన్ కుమార్ నగరి, కన్వీనర్, మమత



# మిల్లెట్స్ & ఆర్గానిక్స్ -2023: బెంగళూరులోని త్రిపురవాసినిలో మూడు రోజుల అంతర్జాతీయ ట్రేడ్ ఫెయిర్ కార్యక్రమం ప్రారంభం



న్యూఢిల్లీ, జనవరి 21:మిల్లెట్స్ – ఆర్గానిక్స్ 2023 ? అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన బెంగళూరులోని త్రిపురవాసినిలో జనవరి 20, శుక్రవారం నాడు ప్రారంభమైంది. మూడు రోజుల ఈవెంట్ ఎగ్జిబిషన్, పెవిలియన్, బి2బి నెట్వర్కింగ్ ఇంకా అనేక విభాగాలుగా విభజించి నిర్వహిస్తున్నారు.

ఈవెంట్ ఎగ్జిబిషన్ సెగ్మెంట్ను కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మై, ప్రారంభించారు. పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి కర్ణాటక పెవిలియన్ను ప్రారంభించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని బి2బి నెట్వర్కింగ్ భాగాన్ని ప్రారంభించారు.

వ్యవసాయం, ఉద్యానవనం, ప్రాసెసింగ్, యంత్రాలు, వ్యవసాయ–సాంకేతికతలో అవకాశాలను అన్వేషించడానికి రైతులు, రైతు గ్రూపులు, దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు, సేంద్రీయ, మిల్లెట్ రంగంలోని కేంద్ర, రాష్ట్ర సంస్థలకు వాణిజ్య ప్రదర్శనకు ఇది వేదిక. కర్నాటక ప్రభుత్వం చిరుధాన్యాలను ప్రోత్సహించడంలో అగ్రగామిగా ఉంది – మొదటి ఆర్గానిక్స్, మిల్లెట్స్ ఫెయిర్ 2017లో, రెండవ,మూడవ ఎడిషన్లు 2018, 2019లో బెంగళూరులో జరిగాయి.

అంతర్జాతీయ సదస్సును కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజె ప్రారంభించారు. నాణ్యమైన మిల్లెట్లను ఉత్తమమైన పురుగుమందుల వాడకంతో అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లి, వారి ఉత్పత్తులకు పోటీ ధరలను పొందడంలో సహాయపడాలని ఆమె పిలుపునిచ్చారు. వ్యవసాయ ఎగుమతులు గణనీయంగా పెరగడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వ నిబద్ధతతో ఉందని అన్నారు.

కర్నాటక ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి స్వాగత ఉపన్యాసంతో సెషన్ ప్రారంభమైంది, అనంతరం కర్ణాటక వ్యవసాయ మంత్రి శ్రీ బి.సి. పాటిల్ పరిచయ ప్రసంగం చేశారు. సహజ సమృద్ధ సంస్థ అభివృద్ధి చేసిన రాఇఇఓఎ బ్రాండ్ ఉత్పత్తులు, మిల్లెట్స్ క్యాలెండర్ 2023ని కర్నాటక ప్రభుత్వ ఉన్నత విద్య, ఐటీ, బీటీ, సైన్స్ ఉ టెక్నాలజీ, స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్ప్రెన్యూర్షిప్, జీవనోపాధి మంత్రి డాక్టర్ అశ్వత నారాయణ సి.ఎన్. ప్రారంభించారు.

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి తన ప్రసంగంలో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రైతులకు బడ్జెట్ కేటాయింపులు 6 రెట్లు పెరిగాయని ప్రముఖంగా ప్రస్తావించారు. అదనంగా, దేశం 10,000 ఎఫ్పిఓలను అభివృద్ధి చేయడం, ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్న విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తితో పాటు సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడంలో రైతులకు సహాయం చేయడంపై దృష్టి సారించిందని ఆయన చెప్పారు. పోషకాహార లోపానికి చిరుధాన్యాల వినియోగమే పరిష్కారమని, దీని వల్ల రైతులు మెరుగైన జీవనోపాధి పొందేందుకు, ఆదాయాన్ని పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని ఆయన ఉద్ఘాటించారు.

వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ జెఎస్ (పంటలు) శుభ ఠాకూర్, మినుములను ప్రోత్సహించడంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ నమూనాను ప్రశంసించారు. ఆమె మాట్లాడుతూ, "కర్ణాటక జిల్లాల వారీగా కిసాన్ మేళాను నిర్వహిస్తూ, పిడిఎస్ విధానం ద్వారా మినుము ధాన్యాలను పంపిణీ చేస్తోంది. దానికి తోడు, కర్నాటకలోని రైతులు ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో మినుములను పండించడం ద్వారా ఆహార ఉత్పత్తిని పెంచడంలో సహాయపడ్డారు. రాబోయే సంవత్సరంలో, జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం) కార్యక్రమాన్ని జాతీయ ఆహార, పోషకాహార భద్రతా మిషన్గా పునర్నిర్మాణం జరుగుతోందని అన్నారు. మిల్లెట్లు ప్రపంచ వేదికకు చేరుకోవడానికి మార్గం సుగమం చేస్తామని ఆమె తెలిపారు.

250కి పైగా స్టాల్స్, మిల్లెట్–ఆర్గానిక్ ఫుడ్ కోర్ట్, బయ్యర్ సెల్లర్ మీట్లు, ఇంటర్నేషనల్ ఎక్స్పో, కాన్ఫరెన్స్, కన్స్యూమర్ కనెక్ట్, ఫార్మర్స్ వర్క్షాప్, వంట, డ్రాయింగ్, క్విజ్ పోటీలు, మిల్లెట్ వంటకాల ప్రదర్శన తదితరాలు ఈ ఫెయిర్లోని కొన్ని ముఖ్యాంశాలు. ఈ ఫెయిర్లో ప్రదర్శించే ముఖ్య ఉత్పత్తులు మినుములు, ఆర్గానిక్లు, సహజ శ్రేణి, ధృవీకరించబడిన అటవీ పంట ఉత్పత్తులు, మిల్లెట్ ప్రాసెసింగ్ యంత్రాలు, సేంద్రీయ తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, బయో–డిగ్రేడబుల్ ప్యాకేజింగ్, పర్యావరణ అనుకూల ఉత్పత్తులు మొదలైనవి. ఫెయిర్ జనవరి 22న ముగుస్తుంది. , చివరి రోజున కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారు.

ప్రజలలో అవగాహన కల్పించడం, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడం, ఆహారం, పోషక భద్రతగా 'గోల్డెన్ గ్రైన్' మిల్లెట్లను ప్రోత్సహించే దిశగా విలువ–గొలుసును బలోపేతం చేయడం లక్ష్యంగా, భారత ప్రభుత్వ ప్రతిపాదనను ఆమోదించి, ఐక్యరాజ్యసమితి సాధారణ సభ (యుఎన్ జి ఏ) 2023 అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం (ఐవైఎం) – 2023గా ప్రకటించింది. ఐవైఎం 2023ని ఘనంగా జరుపుకోవడంలో భారత ప్రభుత్వం ముందంజలో ఉండేందుకు ఈ ప్రకటన కీలకమైంది. గౌరవనీయులైన భారత ప్రధాని, శ్రీ నరేంద్ర మోదీ కూడా భారతదేశాన్ని 'గ్లోబల్ హబ్ ఫర్ మిల్లెట్స్'గా నిలబెట్టడంతో పాటు ఐవైఎం – 2023ని 'పీపుల్స్ మూవ్మెంట్'గా మార్చాలనే ఆలోచనను ఇప్పటికే పంచుకున్నారు.

సింధు లోయ నాగరికత కాలంలో 'మిల్లెట్స్' వినియోగం ఉండేది. భారతదేశంలో మొదటి పంటలలో ఇది ఒకటి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పండిస్తున్న వివిధ రకాల మిల్లెట్లను మొదట భారతదేశంలోనే సాగు చేశారు. ప్రస్తుతం 130 కంటే ఎక్కువ దేశాలలో పండిస్తున్నారు, మిల్లెట్లు ఆసియా, ఆఫ్రికా అంతటా 50 కోట్ల మందికి పైగా సాంప్రదాయ ఆహారంగా పరిగణిస్తున్నారు. భారతదేశంలో, మిల్లెట్లు ప్రధానంగా ఖరీఫ్ పంట, ఇతర సారూప్య ప్రధానమైన వాటి కంటే తక్కువ నీరు, వ్యవసాయ ఇన్పుట్లు అవసరం. జీవనోపాధిని ఉత్పత్తి చేయడానికి,పెంచడానికి రైతుల ఆదాయాన్ని పెంచడానికి, ప్రపంచవ్యాప్తంగా ఆహారం, పోషకాహార భద్రతను నిర్ధారించడానికి మిల్లెట్లు ముఖ్యమైనవి.

# పొత్తులపై నాగబాబు సంచలన వ్యాఖ్యలు!

అమరావతి జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. మరోమారు అధికారంలోకి రావాలని.. 175కి 175 సీట్లు సాధించాలని వైసీపీ ఉవ్విళ్లూరుతోంది. ఇంకోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే శాసనసభలో అడుగుపెడతానంటూ భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఇక జనసేనాని పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎట్టి పరిస్థితుల్లో చీలనివ్వబోనని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ?జనసేన కలిసి పోటీ చేస్తాయనే చర్చలు ఊపందుకున్నాయి. ఇటీవల విజయవాడలో పవన్ కల్యాణ్ ను చంద్రబాబు హైదరాబాద్ లో చంద్రబాబును పవన్ కల్యాణ్ కలవడంతో పొత్తులపై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. ఇటీవల శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగిన సభలో పవన్ మాట్లాడుతూ పొత్తులపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో తాజాగా జనసేన ముఖ్య నేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో జనసేన వీర మహిళలు కార్యకర్తల సమావేశానికి హాజరైన నాగబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

మరోసారి వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీ ఒక పార్టీయేనా.. అరాచకం దుర్మార్గం దౌర్జన్యం కలిస్తే వైసీపీ అంటూ నిప్పులు చెరిగారు.వచ్చే ఎన్నికల్లో పొత్తులు ఎవరితో అనేది పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటిస్తారని నాగబాబు తెలిపారు. పొత్తులు ఖరారు తరువాత ఎవరు ఎక్కడ పోటీ చేయాలో తెలుస్తుందని వివరించారు. వీరమహిళలు జన సైనికులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకోవడానికి కర్నూలు వచ్చానని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి జన సైనికులు బలంగా వున్నారన్న నాగబాబు.. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఇంఛార్జీలను నియమించాలని సూచించారు.తద్వారా పవన్ పొత్తులపై స్పష్టంగానే ఉన్నారని త్వరలో ఈ మేరకు ప్రకటన కూడా చేయబోతున్నట్లు నాగబాబు మాటల ద్వారా స్పష్టమవుతుందని అంటున్నారు. ఆ తర్వాత ఏ పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేస్తుందనేదాని పైన క్లారిటీ వస్తుందంటున్నారు.మరోవైపు టీడీపీ? జనసేన మాత్రమే కలిసి పోటీ చేస్తే మరి బీజేపీ సంగతి ఏంటనే ప్రశ్న కూడా ఉదయిస్తోంది. ప్రస్తుతం జనసేన?బీజేపీల మధ్య పొత్తు ఉంది. బీజేపీ తమ కూటమిలో చేరితే సరి లేకుంటే జనసేన?టీడీపీ కలిసి సాగాలనేది పవన్ కల్యాణ్ అభిప్రాయమని టాక్ నడుస్తోంది

# సఖీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. జిల్లాస్థాయి రివ్యూలో కలెక్టర్-సూర్యకుమారి

అమరావతి: జనవరి 21:మండల స్థాయిలో జరిగిన సఖీ సమావేశంలో పరిష్కరించలేని అంశాలను జిల్లా స్థాయి సమావేశంలో చర్చించాలని, కన్వర్జెన్స్ సమావేశంలో చర్చించి పరిష్కారాన్ని చూడవచ్చని కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి సఖి సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మండల వారీగా జరుగుతున్న సమావేశాలపై సమీక్షించారు. ఎలాంటి సమస్యలు వస్తున్నాయి, ఎలా పరిష్కారం జరుగుతున్నాయి అనే అంశాల పై ఆరా తీసారు. కొత్తగా వివాహం జరిగిన జంటలను గ్రూప్ లు గా చేయడం, వారితో సమావేశాలు నిర్వహించడం ఎలా జరుగుతోందనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశాలకు తప్పనిసరిగా సర్పంచ్ లు హాజరు కావాలని, అపుడు మాత్రమే ఆ గ్రామానికి చెందిన సమస్యలు వారికీ తెలియడమే కాకుండా వాటికి తగు పరిష్కారం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం జిల్లా పంచాయతి అధికారి సర్పంచ్ లందరికీ సర్కులర్ జరీ చేయాలనీ సూచించారు.. ఈవ్ టీజింగ్ , బాల్య వివాహాలు తక్షణమే ఆపాల్సిన అవసరం ఉందని, సర్పంచ్ లు ఇందులో భాగస్వామ్యం అయితేనే సాధ్యమవుతుందని అన్నారు. సఖీ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేటు పాఠశాలలతో పాటు హాస్టల్స్ కూడా నిర్వహించాలని తెలిపారు. ప్రతి 4వ శనివారం సాయంత్రం 4 నుండి 5 గంటల మధ్య పాఠశాలలలో 1 గంట సఖీ సమావేశాలకు తప్పనిసరిగా ప్రధానోపాధ్యాయులు కేటాయించాని, అందుకు ఒక సర్కులర్ జారీ చేయాలనీ డి.ఈ.ఓ కు ఆదేశించారు.

ఈ సమావేశాల వలన డ్రాప్ ఔట్స్ తగ్గడమే కాకుండా బాలికల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో కొన్ని చోట్ల యువత డ్రగ్స్, మద్యం సేవించి ఆకతాయిలుగా తిరుగుతున్నారని తన దృష్టికి వచ్చిందని, ఈ విషయం లో పోలీస్ శాఖ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా నెహ్రూ యువ కేంద్రం ద్వారా యువతకు తగు కౌన్సిలింగ్, అవగాహన జరపాలని కో ఆర్డినేటర్ విక్రం కు సూచించారు. . బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా తప్పక ఆపాల్సిందేనని అన్నారు.

బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారాన్ని స్వయంగా బాలికలే ముందుకు వచ్చి ఇచ్చేలా చైతన్యం కలిగించాలన్నారు. గృహాలలో ఉన్నత చదువు చదివి ఖాళీ గా ఉన్న మహిళలను గుర్తించి వారికీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా స్వయం ఉపాధి , ఉద్యోగ అవకాశాల కు తగు శిక్షణలు ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా జీవన భ్రుతికి అవసరమగు శిక్షణలు అందిస్తే వారి ఆర్థిక స్తోమతను పెంచవచ్చని అన్నారు. అందుకోసం స్కిల్ డెవలప్మెంట్ అధికారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కలసి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈ సమావేశం లో ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, డి.ఎం.హెచ్. ఓ డా. రమణ కుమారి, డి.ఆర్.డి.ఎ , మెప్మా పి.డి లు కళ్యాణ చక్రవర్తి, సుధాకర రావు, జిల్లా పంచాయతి అధికారి నిర్మల దేవి, సి.పి.ఓ బాలాజీ, మండల ప్రత్యేకాదికారులు పాల్గొన్నారు.

# భారత్-ఈజిప్ట్ ఉమ్మడి శిక్షణ విన్యాసాలు 'సైక్లోన్ ఎడిషన్-ఎ' రాజస్థాన్‌లో ప్రారంభం



న్యూఢిల్లీ, జనవరి 21:భారత సైన్యం–ఈజిప్టు సైన్యానికి చెందిన ప్రత్యేక దళాల మొట్టమొదటి ఉమ్మడి విన్యాసాలు రాజస్థాన్లోని జైసల్మేర్లో "ఎక్సర్సైజ్ సైక్లోన్–ఎ" పేరుతో 14 జనవరి 2023 నుంచి కొనసాగుతున్నాయి. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని పెంపొందించడంతో పాటు, తీవ్రవాద అణచివేత, నిఘా, దాడులు, ఇతర ప్రత్యేక కార్యకలాపాలను చేపట్టేటప్పుడు ఎడారి ప్రాంతాల్లో ప్రత్యేక దళాల నైపుణ్యాలను, సహకారాన్ని పంచుకోవడం ఈ విన్యాసాల ఉద్దేశం.

రెండు దేశాల ప్రత్యేక బలగాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే మొదటి దశ ఈ "సైక్లోన్ – ఎ" విన్యాసాలు. రాజస్థాన్ ఎడారుల్లో 14 రోజుల పాటు సాగనున్న ఈ కసరత్తులో ఆయుధాలను ఉపయోగించడం, యుద్ధ పోరాటాలు, నిఘా ఉ లక్ష్యాన్ని గుర్తించడం, ఆయుధాలు, పరికరాలు, ఆవిష్కరణలు, వ్యూహాలు, పద్ధతులు, విధానాల సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం వంటి ప్రత్యేక దళాల నైపుణ్యాలను పెంచే విన్యాసాల్లో రెండు బృందాలు పాల్గొంటాయి. ఈ విన్యాసాల్లో పాల్గొనే సైనికులు ఆయుధ సహిత యుద్ధ పోటారాల్లో ప్రత్యేక దళాళ ఆపరేషన్ల కోసం ఉమ్మడి ప్రణాళికలు రచించి, అమలు పరుస్తారు. గన్స్తో దూరం నుంచే లక్ష్యాలను ఛేదించడం సహా తీవ్రవాద శిబిరాలు/స్థావరాల వీూద మెరుపుదారులు చేస్తారు.

రెండు సైన్యాల సంస్కృతి, నైతికత అర్థం చేసుకునే అవకాశాన్ని ఈ ఉమ్మడి విన్యాసాలు అందిస్తాయి. తద్వారా, భారత్–ఈజిప్టు మధ్య దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేసేలా సైనిక సహకారం ఉ పరస్పర సమాచార మార్పిడిని ప్రోత్సహిస్తాయి.

# మానవతకు మారుపేరు ఎమ్మెల్యే జీఎంఆర్- సొంత నిధులతో టెన్త్ విద్యార్థులకు అల్పాహారం



మెదక్, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి):గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే ప్రక్రియలో భాగంగా.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తూ ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న 1947 మంది విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ రూ.15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి మరో మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. శనివారం పటాన్ చెరువు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణతా శాతం పెరిగించేందుకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు 75 రోజులపాటు అల్పాహారం అందించేందుకు 15 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కోటి రూపాయల అంచనా వ్యయంతో విద్యార్థులందరికీ ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. దీంతోపాటు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా 55 ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ, ఏకాగ్రతతో చదివి పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు జెమిని కుమారి, విజయ, రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, బండి శంకర్ పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రీడలకు ప్రోత్సాహం : ఉప్పల శ్రీనివాస్ గుప్త



హైదరాబాద్, జనవరి 21:హైదరాబాద్ లోని బండ్లగూడ, నాగోల్, వి–స్పోర్ట్స్ అకాడమీలో (ఇండోర్,అవుట్ డోర్ గేమ్స్) ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెండ్స్ కప్–2023 ఇంటర్ క్లబ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ''ఫ్రెండ్స్ కప్–2023" ఇంటర్ క్లబ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో తెలంగాణ లోని పలు జిల్లాల బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొననున్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తకు నిర్వాహకులు బొకే ఇచ్చి, శాలువతో సన్మానించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ కి, క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, నియోజకవర్గ కేంద్రాల్లో స్పోర్ట్స్ స్టేడియంలు కూడా నిర్మిస్తున్నారని అన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ జితేందర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస రావు, రమేష్, ఏసీపీ వెంకట్ రావు, మానకొండూరు జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జంతు సంక్షేమానికి పాటుపడాలి : సంగారెడ్డి కలెక్టర్ శరత్



సంగారెడ్డి, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి):జంతు సంక్షేమానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జంతు సంక్షేమం పై పశు సంవర్ధక శాఖ ముద్రించిన కరపత్రాన్ని అదనపు కలెక్టర్ రాజార్షి షా తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జంతువుల పట్ల కరుణ చూపాలన్నారు. జంతు సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తీసుకొచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు. మానవుల అవసరాలకు అనుగుణంగా అడవులు నరకడం, కొండలు, నదులు, సరస్సులు ఆక్రమించుకోవడం వల్ల జంతుజాలం అంతరించడంతో ప్రకృతి సమతుల్యత కోల్పోయి పలు వైపరీత్యాలకు దారితీస్తుందని తెలిపారు. మానవ తప్పిదాలతో జంతుజాలం తమ ఉనికిని కోల్పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జంతు రక్షణకు వన్యప్రాణి సంరక్షణ చట్టం, జంతు హింస నివారణ చట్టాలను చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. ఈ చట్టం మేరకు జంతువులను, పక్షులను, నీటిలో జీవించే జలచరాలను హింసించి, హాని కలిగించినట్లైతే శిక్షార్హులు అవుతారని తెలిపారు. వీధుల్లో తిరిగే జంతువుల పట్ల కరుణ చూపించాలని, హింసకు గురి చేయరాదని, పక్షులు నివసించే చెట్లను నరకవద్దని, పశువులు జంతువులు, పక్షులను రవాణా చేయునప్పుడు తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు వేయించాలని సూచించారు.

# ఫిబ్రవరిలో అసెంబ్లీ - బడ్జెట్ సమావేశాలకు కసరత్తు..

అమరావతి: జనవరి 21: ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో బడ్జెట్ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలోనే గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ను కలవనున్నట్లు తెలుస్తోంది. ఈసారి బడ్జెట్ సమావేశాలను దాదాపు నెల రోజులపాటు జరపాలని కూడా ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆమేరకే సభ సజావుగా నడిపిస్తూనే గడచిన మూడున్నరేళ్లుగా ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందనే దానిపై అంశాలవారీగా కూలం కుశంగా వివరించేలా ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ రూపొందించు కుంటోంది. ఈసారి సమావేశాల్లో మూడు రాజధానుల బిల్లును పెట్టి తీరాలని ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధమౌతోంది. మార్చిలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ కేంద్రంగా పరిపాలన ప్రారంభించాలని ఉవ్విళ్లూరుతున్న సీఎం జగన్ ఆమేరకు మూడు రాజధానుల బిల్లుకు తుదిమెరుగులు దిద్దుతున్నారని అంటున్నారు. దీనితోపాటు మరో 10 నుండి 15 బిల్లుల వరకూ సభ ముందుకు వచ్చే అవకాశముందని అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే, రాష్ట్రంలో ముందస్తు ప్రచారం ఊపందుకున్న నేపథ్యంలో సీఎం జగన్ నెల రోజులపాటు ఈ సమావేశాలను నిర్వహించ బోతున్నారని ప్రతిపక్షాలు పేర్కొంటున్నా యి. ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు కూడా ముందస్తుకు సంకేతాలిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమ వుతోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి జరగ బోయే బడ్జెట్ సమావేశాలు రాష్ట్ర రాజకీయా ల్లో అత్యంత కీలకంగా మారబోతున్నాయి.


జనని
(సాంఘిక సాంస్కృతిక సమితి)
చెన్నై-118
శ్రీ బొందల నాగేశ్వరరావు రచన
"ఆ నలుగురా...!?" (కథా సంపుటి)
పుస్తకావిష్కరణ సభ
తేది, సమయం
29.01.2023 ఆదివారము, ఉదయం 10.30 గంటలకు
వేదిక
శ్రీ ముక్కాల నమ్మాళ్వార్ శ్రేష్ఠిగారి ఆడిటోరియం,
డి.ఆర్.బి.సి.సి. మహోన్నత పాఠశాల ప్రాంగణం, పెరంబూరు, చెన్నై - 11.
ప్రార్థన : శ్రీ ఎస్.పి. మోహన్
అధ్యక్షత : డా॥ మన్నవ గంగాధరప్రసాద్ (ఉపాధ్యక్షులు, జనని, చెన్నై)
ముఖ్య అతిథి/ఆవిష్కరణ : శ్రీ తమ్మినేని బాబు (అధ్యక్షులు, తమిళనాడు తెలుగు సాంస్కృతిక సంఘం, చెన్నై)
తొలి ప్రతి స్వీకర్త : శ్రీ ముద్దులూరు సురేష్ (తెలుగు శాఖాధ్యక్షులు, డి.ఆర్.బి.సి.సి. హిందూ కళాశాల, చెన్నై)
అభినందనలు : డా॥ టి.ఆర్.ఎస్. శర్మ (కార్యదర్శి, పెరంబూరు తెలుగు సాహితీ సమితి, చెన్నై)
శ్రీ గుడిమెట్ల చెన్నయ్య (ప్రధాన కార్యదర్శి, జనని, చెన్నై)
డా॥ బెల్లంకొండ నాగేశ్వరరావు (బాల సాహితీవేత్త, చెన్నై)
సమీక్షకులు : ఆచార్య విస్తాలి శంకరరావు (తెలుగు శాఖాధ్యక్షులు, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై)
స్పందన : శ్రీ బొందల నాగేశ్వరరావు (రచయిత)
సభా నిర్వహణ : శ్రీమతి నిడమర్తి వసుంధరాదేవి
భోజనం : మధ్యాహ్నం 1.00 గంటకు
అందరూ ఆహ్వానితులే!

# ఢిల్లీ కంటోన్మెంట్లో ఎన్ సీ సీ రిపబ్లిక్ డే క్యాంపును సందర్శించిన రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 21:రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, జనవరి 21, 2023న, ఢిల్లీ కాంట్‌లోని నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఔఅఅ) రిపబ్లిక్ డే క్యాంప్‌ను సందర్శించి, క్యాడెట్ల ఆదర్శవంతమైన పనితీరు మరియు విధినిర్వహణ కోసం వారికి రక్షా మంత్రి పదక్, కమెండేషన్ కార్డ్‌లను అందజేశారు. ఈ సంవత్సరం, రక్షణ మంత్రి పదక్‌ను నార్త్ ఈస్టర్న్ రీజియన్ డైరెక్టరేట్‌కి చెందిన అండర్ ఆఫీసర్ టింగ్గేయుచిలే న్రియామ్ మరియు రాజస్థాన్ డైరెక్టరేట్‌కి చెందిన క్యాడెట్ అవినాష్ జాంగిర్‌కు ప్రదానం చేశారు. ఒడిశా డైరెక్టరేట్‌కు చెందిన కెప్టెన్ ప్రతాప్ కేశరి హరిచందన్, తమిళనాడుకు చెందిన క్యాడెట్ అండర్ ఆఫీసర్ జెన్నీ ఫ్రాన్సినా విక్టర్ ఆనంద్, పుదుచ్చేరి, అండమాన్ ఉ నికోబార్ డైరెక్టరేట్, జమ్మూ ఉ కాశ్మీర్‌కు చెందిన క్యాడెట్ ఫిజా షఫీ ఉ లడఖ్ డైరెక్టరేట్‌కు రక్షా మంత్రి కమెండేషన్ కార్డ్‌లు లభించాయి.

శిబిరంలో పాల్గొంటున్న సుమారు 2,000 మంది క్యాడెట్‌లకు స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో, రక్షణ మంత్రి కొత్త మార్గాలను గుర్తించి, దేశం వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు కృషి చేయాలని వారికి ఉద్బోధించారు. అయితే, వారు దేశంలోని పురాతన విలువలు సంప్రదాయాలతో ఉండాలని మరియు వినయంతో తమకు నచ్చిన రంగంలో పని చేయాలని కోరారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ భద్రతా దృశ్యం కారణంగా తలెత్తే సవాళ్లను ఎదుర్కోవడానికి దేశాన్ని సన్నద్ధం చేయడానికి ప్రభుత్వం ఎటువంటి అవకాశాన్నీ వదిలిపెట్టడం లేదని అన్నారు. అయితే, కాలంతో పాటు మారడం చాలా అవసరమని, దేశం యొక్క అద్భుతమైన గతంతో అనుసంధానం కావడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన బలమైన, సుసంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడమే లక్ష్యమని ఆయన అన్నారు.

'వాడుకొని విసిరేసే' భావనను తొలగించుకోవాలని రక్షణ మంత్రి యువతకు పిలుపునిచ్చారు, ఈ దురలవాటు వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమాజం పర్యావరణం ఎక్కువగా నష్టపోతున్నాయని ఎత్తిచూపారు. పర్యావరణాన్ని నాశనం చేయడం అంటే జీవన విధ్వంసం అని చెబుతూ, వీలైనంత వరకు వస్తువులను తిరిగి ఉపయోగించాలని మరియు ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని యువత మరియు జాతికి విజ్ఞప్తి చేశారు.

పెద్దలను, కుటుంబాన్ని స్నేహితులను గౌరవించాలని యువతను కోరుతూ, వారి వ్యక్తిగత జీవితంలోకి 'వాడుకొని విసిరేసే' భావన రాకూడదని కూడా ఆయన ప్రోత్సహించారు. విజ్ఞానం మరియు విద్య ముఖ్యమైనవి అయితే, జీవిత విలువలు సమాన ఔచిత్యాన్ని కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ క్యాడెట్లు జ్ఞానాన్ని పొందడం మరియు సంపదను సంపాదించడంపై శ్రద్ధ చూపినంత మాత్రాన సరిపోదు, వ్యక్తిత్వ నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. క్యాడెట్‌లు తమ కృషి, అంకితభావం, విలువలతో విజయపథంలో దూసుకుపోతారని, దేశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

సాయుధ దళాలు అన్ని రకాల సవాళ్ల నుండి దేశాన్ని కాపాడుతున్నాయని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కి చెప్పారు; శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సివిల్ అధికారులు మరియు ఇతరులు వారితో భుజం భుజం కలిపి అన్నిరకాల సహాయాన్ని అందిస్తున్నారు. "ఎప్పుడైనా యుద్ధం చేయాల్సిన అవసరం వస్తే, దేశం మొత్తం మన సాయుధ దళాల వెనుక ఉంటుంది. గతంలో భారత్ తన శత్రువులను ఓడించి అనేక యుద్ధాల్లో విజయం సాధించడం సమిష్టి కృషి ఫలితమే" అని ఆయన అన్నారు.

ఎంతో విభిన్నత వైవిధ్యం ఉన్నప్పటికీ, భారతదేశం ఐక్యంగా ఉందని, తన ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవడానికి ముందుకు సాగుతుందని ఆయన సూచించారు. "నేపథ్యాలతో సంబంధం లేకుండా, భారతీయులందరూ ముందుకు వచ్చి దేశ నిర్మాణానికి సహకరిస్తారు. భారతదేశం నిరంతరం ప్రపంచంలోని అగ్రగామి దేశాలలో ఒకటిగా ఎదగడానికి ఇదే ప్రధాన కారణం. ఈ అంశాన్ని మన జీవితంలో అమలు చేయాల్సిన అవసరం ఉంది. కలిసి పని చేయడం వల్ల బలం రెట్టింపు అవుతుంది, విజయావకాశాలు పెరుగుతాయి మరియు అహంకార భావనను నిరోధిస్తుంది. ఎన్‌సిసి క్యాడెట్‌లు తమ వ్యక్తిత్వంలో అహంకారాన్ని ఎప్పటికీ ఒక భాగంగా మార్చుకోకూడదని మరియు దేశం మరియు సమాజానికి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉండాలని ఆయన అన్నారు.

కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి క్యాడెట్‌లచే సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ మరియు ఎన్‌సిసికి చెందిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్స్ నుండి తీసుకోబడిన ఎన్‌సిసి క్యాడెట్‌ల బృందం అందించిన గార్డ్ ఆఫ్ హానర్‌ను కూడా ఆయన తనిఖీ చేశారు. భిన్నత్వంలో భారతదేశం యొక్క ఏకత్వానికి ప్రతీకగా పేర్కొంటూ, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న మొత్తం 17 డైరెక్టరేట్‌ల నుండి వచ్చిన క్యాడెట్‌లను వారి ప్రదర్శనలకు ఆయన ప్రశంసించారు.

వివిధ సామాజిక అవగాహన ఇతివృత్తాలను వివరిస్తూ క్యాడెట్లు తయారు చేసిన ఫ్లాగ్ ఏరియాను కూడా రక్షా మంత్రి సందర్శించారు. క్యాడెట్‌లు వారి వారి నమూనాలపై ఆయనకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత, ఆయన 'హాల్ ఆఫ్ ఫేమ్'ని సందర్శించారు, గత 75 సంవత్సరాలలో ఎన్ సీ సీ యొక్క పూర్వ విద్యార్థుల ఫోటోగ్రాఫ్‌లు, మోడల్స్ మరియు ఇతర విజయాల ఆకట్టుకునే సేకరణ తో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే, డిజి ఎన్‌సిసి లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్‌పాల్ సింగ్ మరియు ఇతర సీనియర్ సివిల్ ఉ మిలిటరీ అధికారులు పాల్గొన్నారు.

## అర్హత గలవారికి సదరం ధ్రువపత్రం

మెదక్, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి):జిల్లా ప్రభుత్వాసుపత్రి నందు వికలాంగులను గుర్తించి అర్హత గలవారికి సదరం ధ్రువపత్రం అందజేయుటకు జనవరి 2023 మాసానికి సంబంధించి శారీరక, మానసిక వికలాంగులకు తేదీలను మీ సేవ/ఈ సేవ కేంద్రాలకు కేటాయించామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు కాగోరు దివ్యంగులు తమ సమీపంలోని మీ సేవ లేదా ఈ సేవ కేంద్రం నందు ఆన్ లైన్ లో స్లాట్ బుక్ చేసుకొని రసీదు పొంది కేటాయింపబడిన రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల లోపు జిల్లా ఆసుపత్రిలో హాజరు కావలసినదిగా ఆయన సూచించారు. వచ్చేటప్పుడు తప్పనిసరిగా మీ సేవ రసీదు, ఫోటో, ఆధార్ జిరాక్స్, సంబంధిత మెలికలు రిపోర్టర్స్ తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఆన్ లైన్ లో నమోదు కానీ వారు సదరం క్యాంప్ కు హాజరు కావద్దని విజ్ఞప్తి చేశారు.

## అభినందనలు.. ఆత్మీయ పలకరింపులు



ఖమ్మం, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): కలకాలం మీ వెంటే ఉంటామని... మీ అడుగు జాడల్లోనే పయనిస్తామని... భవిష్యత్తు రాజకీయాలకనుగుణంగా మీరు తీసుకునే నిర్ణయమే మాకు శిరోధార్య మని పేర్కొంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేకమంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల సంఖ్యలో తరలివచ్చి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకు న్నారు. రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకున్న తొలుత మీతోనే చర్చిస్తానని వారికి స్పష్టం చేశారు. అనంతరం వెయిట్ లిఫ్టింగ్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణిని అభినందించారు. ముస్లిం మహిళలు పొంగులేటికి ఇమామ్ జమ్ కట్టి ఎల్లప్పుడు మీ వెంటే ఉంటామని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలోని పలు ఆలయాల, చర్చిల నిర్మాణ నిమిత్తం విరాళాలను అందజేశారు.

## వయస్సుకు రిటైర్మెంట్ లేదు-మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడి

మెదక్,జనవరి 21(నేటినిజం ప్రతినిధి):వయస్సుకు రిటైర్మెంట్ లేదని ,వయస్సు పైబడినా యువకుల్లా క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడం ముదావహమని, నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మనం చిన్నప్పుడు ఎన్నో క్రీడలు ఆడామని, కానీ నేడు యువత చరవాణిలను, వీడియో గేమ్స్ కు ఇచ్చినటువంటి ప్రాధాన్యత క్రీడలకు ఇవ్వడం లేదని అన్నారు. శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించే నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తొమ్మిదవ తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్ -2023 అథ్లెటిక్ క్రీడా పోటీలను క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడల పతాకాన్ని ఆవిష్కరించి , వారి నుండి గౌరవ వందనం స్వీకరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 5 సంవత్సరాల నుండి 95 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఈ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొనడం విశేషమన్నారు. 25 జిల్లాల నుండి 23 క్రీడ అంశాలతో 715 మంది క్రీడాకారులు ఈ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు ఫిబ్రవరి 15,16 న హర్యానాలో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని, అక్కడ మంచి ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం ఏర్పాటు చేస్తామని పద్మా దేవేందర్ రెడ్డి తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా "కృష్ణా రామ" అనే వయసులో హై జంపు, లాంగ్ జంపులో పోటీల్లో పాల్గొన్న వారిని చూసి దేశంలో ఉన్న యువత స్ఫూర్తి పొందాలని కోరారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం కలిగి ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మెదక్ జిల్లా కేంద్రం ఏర్పడి ఏడున్నర కోట్లతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పరచుకొని నేడు అథ్లెక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ హాస్టల్ ఆవశ్యకత అవసరముందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏప్రిల్ మాసంలో జిల్లాకు వచ్చే అవకామేశముందని ఆ సందర్భంగా క్రీడాకారులకు వసతికి హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. వచ్చే స్పోర్ట్స్ మీట్ కూడా మెదక్ లో పెట్టేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ లో పాల్గొని షాట్ ఫుట్ వేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్స్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, అథ్లెటిక్స్ ఆర్గనైజేషన్ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మర్రి లక్ష్మణా రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్లో గంజాయిని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ ..20 కిలోల గంజాయి స్వాధీనం



హైదరాబాద్, జనవరి 21: రైల్లో అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి నుంచి 4 లక్షల విలువ చేసే 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పె?క్టర్ ఎం. శ్రీను వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ కు చెందిన శైలేంద్ర కుమార్ (33) వృత్తి రీత్యా కూలీ పని చేసుకుంటూ ఈ నెల 19వ తేదీన విశాఖపట్న ంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి గంజాయిని కొనుగోలు చేశాడని తెలిపారు. వాటిని ప్యాక్ చేసి మధురకు దూరంతో ఎక్స్‌ప్రెస్ రైల్లో తరలిస్తూ ఈ నెల 20న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడని వివరించారు.రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం ఒకటి వద్ద రైల్వే ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు తనిఖీలు చేస్తుండగా నిందితుడు శైలేంద్రకుమార్ అనుమానస్పదంగా కనిపించడంతో అతని వద్ద ఉన్న బ్యాగ్‌లను తనిఖీలు చేశారని చెప్పారు. బ్యాగ్‌లలో 20 కిలోల గంజాయిని గుర్తించిన రైల్వే పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. ఈసమావేశంలో ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నరసింహ, ఎస్ఐ ఎం.ఎ మజీద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం కొనుగోలు డబ్బులు తక్షణమే చెల్లించాలి:దుర్గాప్రసాద్



ఖమ్మం, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): సత్తుపల్లి నియోజకవర్గంలో రైతులకు అతి ప్రధానమైన పంట వరి, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి నెలరోజులు అవుతున్న నేటికీ కూడా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి ప్రభుత్వం డబ్బులు జమ చేయలేదు. రైతులు బ్యాంకర్ల దగ్గరకి వెళితే ఆధార్ లింక్ కావడం లేదని, అందుకే ఓటీపీ లు రావడం లేదని మీసేవా కేంద్రాల్లో ఆధార్ లింక్ చేసుకోవాలి, అని చెప్పడంతో రైతులు మీసేవ కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి చూసినా అక్కడ కూడా నిరాశే మిగులుతుంది. అంతేకాకుండా మీసేవ నిర్వాహకులు ఓటీపీ లు రాకుండా ప్రభుత్వం తరుపునుండే సాంకేతిక లోపం చూపిస్తున్నదని సాకులు చెబుతుండటంతో రైతులు కన్నీరు మున్నీరుతో నిరాశగా వెనుతిరగాల్సిన పరిస్తితి వస్తుంది. ప్రభుత్వం రైతుల దగ్గరనుండి కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు డబ్బులు రావకపోవడం వలన ఇప్పటికే అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన సొమ్ముకు వడ్డీలు కడుతూ మళ్ళీ ఇప్పుడు వేసే పంటలకు పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన పని దాపురిస్తోందని కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్ తెలియజేసినారు. ఈ సమస్యని త్వరితగతిన పరిష్కరించి సకాలంలో రైతులకు డబ్బులు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## టీఎస్ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించిన సంక్రాంతి సీజన్

హైదరాబాద్, జనవరి 21: టీఎస్ఆర్టీసీకి సంక్రాంతి సీజన్ కాసుల వర్షం కురిపించింది. ఈ పండుగ సీజన్‌లో టీఎస్ ఆర్టీసీకి రూ. 165.46 కోట్ల ఆదాయం సమకూరింది.

గత ఏడాది కన్నా రూ. 62.29 కోట్ల ఆదాయం అదనంగా వచ్చింది. 11 రోజుల్లో 2.82 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రకటించారు.

అయితే కేవలం జనవరి 11 నుంచి 14 తేదీల్లో అంటే నాలుగు రోజుల్లోనే 1.21 కోట్ల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. గతేడాదితో పోల్చితే ఆ నాలుగు రోజుల్లోనే 5 లక్షల మంది అధికంగా ప్రయాణించారు. ఇదంతా పోలీసులు, ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ అధికారులు, టీఎస్ ఆర్టీసీ సిబ్బంది వల్లే సాధ్యమైందని సజ్జనార్ పేర్కొన్నారు.

## ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ నీడనిచ్చే గొడుగులు పంపిణీ



ములుగు , జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉఖ కోఆర్డినేటర్ ఎన్ సుధాకర్ రెడ్డి సహకారంతో ములుగు లో కంకులు అమ్ముకునే వారికి బండారుపల్లి రోడ్ వద్ద ఒక్కరికి, ములుగు బస్సు స్టాండ్ వద్ద ఒక్కరికి నీడనిచ్చే రెండు పెద్ద గొడుగులను పంపిణీ చేయడం జరిగినది. అవసరార్థులను ఆదుకోవడం లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశమని 320 మల్టిపుల్ జిఎంటి కోఆర్డినేటర్ దీపక్ భట్టాచార్జి అన్నారు. 320ఈ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు,320 బి డిస్ట్రిక్ట్ గవర్నర్ కిషోర్ అగర్వాల్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ వారు ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్ వి డి జి వెంకట్ రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ఎం రవీందర్, 320 బి లయన్స్ సభ్యులు ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చుంచు రమేష్, కోశాధికారి మెరుగు రమేష్ లయన్ ఆడెపు రాజు, మాట్ల బద్రి, వెల్దండి శ్రీధర్ మొదలగు వారు పాల్గొన్నారు

## విద్యుత్ ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి : సీఎండీ ప్రభాకర్ రావు

హైదరాబాద్, జనవరి 21: సంస్థ అభివృద్ధి కోసం విద్యుత్ ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంచుకోవాలని టీఎస్ టీఎస్ జెన్‌కో, ట్రాన్స్ కో సీఎండీ ప్రభాకర్ రావు సూచించారు. తెలంగాణ విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2023 నూతన డైరీ, క్యాలెండర్ ను శనివారం ఆర్టీసీ కళా భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఉద్యోగుల టెక్నికల్ పనితీరు బాగుంది .ఫైనాన్సియల్ ఫెర్ఫామెన్స్ ఎందుకు మెరుగు పడటం లేద'ని పేర్కొన్నారు.

మీటర్ సేల్స్ పెంచడం, వృధా ఖర్చులు తగ్గించుకోవడమే ముందు కనిపిస్తోందని వెల్లడించారు. కరెంట్ ఉత్పత్తి, పంపిణీ కోసం రూ. 37 వేల కోట్లు కేటాయించామని ఆయన పేర్కొన్నారు.ట్రాన్స్ కో, జెన్కో బాగున్నా. డిస్కమ్స్ పరిస్థితి బాగోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలో సైబర్ క్రైమ్ పెరిగిందని అన్నారు. ఉద్యోగులు టెక్నాలజీ మీద,కమ్యూనికేషన్ స్కిల్స్ మీదు పట్టు పెంచుకోవాలన్నారు.బీహెచ్ఈఎల్‌కు రూ. 40 వేల కోట్ల కాంట్రాక్టు ఇవ్వడం వల్ల 5 నుంచి 6 వేల కోట్లు ఖర్చులు తగ్గాయని అన్నారు.అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.పీఆర్సీ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని,విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగ ఖాళీలను రాజ్యాంగ, న్యాయబద్ధంగా భర్తీ చేస్తామని అన్నారు.

## ములుగు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్



ములుగు , జనవరి 21: (నేటినిజం ప్రతినిధి): ఈ రోజున, ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, తేది:11.02. 2023 రోజున నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి.వి.పి. లలిత శివజ్యోతి మాట్లాడుతూ "జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచనల మేరకు తేదీ 11:02:2023 రోజున ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారిని ఎటువంటి ఒత్తిడిలకు గురి చేయకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలియజేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయిననూ న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి టి.మాధవి, అడిషనల్ కలెక్టర్ వై.వి.గణేష్, సి.సి.ఆర్.బి. డి.ఎస్పీ. యన్.సుభాష్ బాబు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవ రథాన్ని ప్రారంభించిన ..!

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ .

సంగారెడ్డి, జనవరి 21(నేటి నిజం ప్రతినిధి) ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి ప్రచార రథం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ తిరుగుతుందన్నారు.

జనవరి 21న సంగారెడ్డి నియోజకవర్గం నుండి అందోల్ కు వెళుతుందని, 22న అందోల్ నుండి నారాయణఖేడ్ కు, 23న నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి జహీరాబాద్ కు, 24న జహీరాబాద్ నుండి పటాన్చెరు కు వెళుతుందని తెలిపారు.




జనవరి 25న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించు జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటుందని తెలిపారు. ప్రచార రథం తో పాటు తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆయా నియోజకవర్గాలలో జాతీయ ఓటరు దినోత్సవం, తదితర అంశాలపై ప్రజలకు తమ కళాజాత కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ఏ ఓ, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ ,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ రన్నర్ అఫ్ గా మీడియా టీం , విజేత గా ఫారెస్ట్ టీం

### -విజేతగా నిలిచిన టీమ్ లకు ట్రోఫీ అందించిన జిల్లా కలెక్టర్ ఎస్ . కృష్ణ ఆదిత్య.

ములుగు , జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): శుక్రవారం ప్రారంభించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసాయి.



జిల్లా ఉద్యోగులు పాత్రికేయులు క్రికెట్ టోర్నమెంట్ లో ఉదయం సెమిఫైనల్ లో కలెక్టరేట్ టీం వర్సెస్ మీడియా టీం తలపడగా మీడియా టీం ఫైనల్ కు చేరుకుంది. మధ్యాహ్నం అటవీ శాఖ వర్సెస్ పంచాయతీరాజ్ శాఖ సెమి ఫైనల్ లో తలపడగా అటవీ శాఖ ఫైనల్ కు చేరుకుంది. అటవీ శాఖ ఫారెస్ట్ టీం మీడియా టీం ఫైనల్లో తలపడగా ఫారెస్ట్ టీం విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుపొంది.రన్నర ఫ్ గా మీడియా టీం నిలిచింది వీరికి జిల్లా కలెక్టర్ యస్. కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా ట్రోఫీ మెమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లయ్య, వేణు, జగదీష్, నాగేందర్, నరేష్, రమేష్, శ్రీనివాస్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడప కార్యక్రమంలో ధర్మసోత్ రామ్ నాయక్



ఖమ్మం, జనవరి 21 (నేటి నిజం ప్రతినిధి): వైరా నియోజకవర్గం కొనిజర్ల మండలం దిద్దుపుడి గ్రామంలో వైయస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిలమ్మ ఆదేశాల మేరకు గడప గడప కార్యక్రమం ధర్మసోత్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించి కమిటీలు వేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి హాజరైన వైరా మండల ప్రధాన కార్యదర్శి మారుతి సతీష్ శర్మ, కొనిజర్ల మండల అధ్యక్షులు జకరయ్య, కోట్ల వెంకటేశ్వరరావు, చెరుకుమల్ల రాంబాబు, పోట్ల అచ్యుతారావు, కోట సీతారామయ్య, పోట్ల సమత, టి. అంజి, సూర్యం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో అట్టహాసంగా ప్రాపర్టీ షో ప్రారంభం



నిజామాబాద్, జనవరి 21:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నమస్తే తెలంగాణ , తెలంగాణ టుడే సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రాపర్టీ షో అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, నమస్తే తెలంగాణ - తెలంగాణ టుడే వైస్ ప్రెసిడెంట్ డి.చిరంజీవి , నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి , నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం జనరల్ మేనేజర్ సురేందర్ రావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాలకు చెందిన బిల్డర్లు స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీరికి తోడుగా జాతీయ బ్యాంకులు సైతం రుణ సదుపాయానికి సంబంధించిన వివరాలతో స్టాళ్లను ఏర్పాటు చేశారు. వినూత్న ఆలోచనతో నిజామాబాద్లో తొలిసారిగా ప్రాపర్టీ షో ఏర్పాటు చేయడం సంతోషకరమని మంత్రి వేముల కితాబు ఇచ్చారు.

# దుబ్బ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న ఏనుగు మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం వేములవాడ రూరల్ మండలం నాగాయపల్లెలో "దుబ్బ రాజరాజేశ్వర స్వామి, కొడుముంజ (ఆర్ అండ్ ఆర్) కాలనీ లో "రామప్ప స్వామి వారిని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ మనోహర్ రెడ్డిని సన్మానించారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏష తిరుపతి, ఎంపీపీ బండ మల్లేశం, పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, సర్పంచులు సుమన్, కట్కం మల్లేశం, చంద్రయ్య, కదిరె రాజు, పర్శరాం, ప్రశాంత్, కాశ శ్రీనివాస్, సురేష్, సాయి వైభవ్, అరుణాద్రి గౌడ్, లక్ష్మీ రాజం గౌడ్, ఆదిత్య, నరేష్ పటేల్, ఉన్నారు

# బాల రచయితల కోసం ముస్కాన్ లిట్‌ఫెస్ట్ యువ సాహిత్య ప్రతిభ




హైదరాబాద్, జనవరి 21: కోల్‌కతాకు చెందిన ముస్కాన్ ఆధ్వర్యంలో దేశంలోని కొన్ని ప్రముఖ సామాజిక, సాంస్కృతిక, కార్పొరేట్ సాహిత్య సంస్థలు మొదటిసారిగా ఒక విశిష్ట సాహిత్య ఉత్సవాన్ని'బాల రచయితల కోసం ముస్కాన్ లిట్‌ఫెస్ట్'ను నిర్వహించేందుకు ఒక్కటయ్యాయి. -లాభాపేక్ష లేని ట్రస్ట్‌లు, ప్రభా ఖైతాన్ ఫౌండేషన్ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ ట్రస్ట్. ఢిల్లీలోని ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ ప్రాంగణంలో మూడు రోజులపాటు ఈ కార్యక్రమం జరిగింది. ప్రభా ఖైతాన్ ఫౌండేషన్‌కు చెందిన ఎహ్సాస్ మహిళ షింజినీ కులకర్ణి రూపొందించిన 'ఉడాన్' అనే అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. ఢిల్లీకి చెందిన హుమా ఖలీల్ మిర్జా, ఎహ్సాస్ మహిళ , ఇండోర్‌కు చెందిన ఉన్నతి సింగ్, ఎహ్సాస్ మహిళ కూడా ప్రదర్శనలో పాల్గొని ఉత్సాహపరిచారు. కేంద్ర మహిళా , శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజపర మహేంద్రభాయ్ కాళూభాయ్ దేశం నలుమూలల నుండి పాఠశాలకు చెందిన 30 మంది యువ రచయితలతో సంభాషించారు.

''ముస్కాన్ యువ ప్రతిభావంతులైన రచయితలకు వారి రచనలను ప్రదర్శించడానికి భవిష్యత్ ప్రతిభను ప్రేరేపించడానికి పీకేఎఫ్ యొక్క అద్భుతమైన చొరవ" అని మంత్రి అన్నారు. యువ రచయితలకు సర్టిఫికెట్లు కూడా అందించారు. ముస్కాన్ చొరవ ద్వారా పిల్లలలో చదివే అలవాటును పెంపొందించడానికి ప్రభా ఖైతాన్ ఫౌండేషన్ చేస్తున్న ప్రశంసనీయమైన ప్రయత్నాల కోసం పిల్లలలో అత్యంత ప్రజాదరణ పొందిన, ఇష్టపడే మరియు గౌరవించే రచయిత రస్కిన్ బాండ్ ఒక సందేశంలో ప్రశంసించారు. మూడు రోజుల లిట్‌ఫెస్ట్ ఈ నెల 10 నుండి 12 తేదీలలో సహకారంతో ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ సాహిత్య అకాడమీతో కలిసి నాలెడ్జ్ పార్టనర్‌గా నిర్వహించబడింది. శ్రీ సిమెంట్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్మన్ ప్రియాంక్ కనూంగో సమక్షంలో ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచ్చిదానంద్ జోషి, మెంబర్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ మరియు అకడమిక్ హెడ్; ఐఐసి డైరెక్టర్ కె ఎన్ శ్రీవాస్తవ, సాహిత్య అకాడమీ కార్యదర్శి కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురు ఫొటోగ్రాఫర్స్ మృతి

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 21: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల పరిధిలోని కోటిలింగాల క్రాస్‌రోడ్స్‌లో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు ఫొటోగ్రాఫర్స్ ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఓ ఐదు మంది ఫొటోగ్రాఫర్లు కలిసి.. ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్ నిమిత్తం భద్రాచలం సమీపంలోని మోతెకు వెళ్తున్నారు. అయితే ఫొటోగ్రాఫర్లు ప్రయాణిస్తున్న కారును బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ఫొటోగ్రాఫర్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.

మృతులను ఓదెల కల్యాణ్(28), కొంపల్లి శివకోటి(31), బైరి రాము(32), బీ అరవింద్(21)గా గుర్తించారు. క్షతగాత్రుడిని ఏ క్రాంతిగా నిర్ధారించారు. శివకోటి, కల్యాణ్, క్రాంతి నర్సంపేట వాసులు కాగా, రాము, అరవింద్ కమలాపూర్‌కు చెందిన వారని పోలీసులు తెలిపారు.

# అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలి:కలెక్టర్

ఖమ్మం, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేడు (ఆదివారం) నిర్వహించనున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటన తెలిపారు. టిఎస్పిఎస్సి నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పరీక్ష కోసం జిల్లాలో 6664 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వీరి కోసం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు ఇంకనూ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొనని వారు డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేడు ఆదివారం (జనవరి 22)న ఉదయం, సాయంత్రం నిర్వహించు ఈ పరీక్షకు ఉదయం సెషన్ లో 09.45 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు 02.15 గంటలకు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేయబడతాయని, ఆ తర్వాత విద్యార్థులు ఎవరిని కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరని ఆయన తెలిపారు. మోడల్ ఓఎంఆర్ షీట్ లో బబ్లింగ్ ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ జవాబు పత్రంలో తప్పు బబ్లింగ్ కాకుండా నివారించాలన్నారు. అస్పష్టమైన ఫోటో/ చిన్న ఫోటో/ ఫోటో లేకుండా లేదా సంతకం లేకుండా హాల్ టికెట్ ను డౌన్లోడ్ చేసుకున్న అభ్యర్థులు గెజిటెడ్ అధికారి చేత ధ్రువీకరించబడిన మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని, పరీక్ష హాల్లోని ఇన్విజిటర్ కు అప్పగించిన తర్వాతే అభ్యర్థిని పరీక్ష కు అనుమతించబడునని ఆయన అన్నారు. అభ్యర్థులు ఐడెంటిటికి తప్పనిసరిగా ఆధార్/ డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డ్, ఓటర్ ఐడి, బ్యాంకు పాస్ బుక్ మొదలైన వాటిలో ఏదో ఒకటి తప్పనిసరిగా పరీక్ష కేంద్రానికి తీసుకురావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# క్యాబినెట్ మీటింగ్ జరుగుతుండగానే గబాన్ విదేశాంగ మంత్రి హఠాన్మరణం

లిబ్రెవిల్లే, జనవరి 21: గబాన్ విదేశాంగ మంత్రి మైఖేల్ మౌసా అడామో హఠాన్మరణం చెందారు. క్యాబినెట్ మీటింగ్ జరుగుతుండగానే ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఆయన కుప్పకూలారు. ఈ విషయాన్ని గబాన్ అధ్యక్షుడు అలీ బొంగో ఒడింబా ట్విటర్ ద్వారా తెలియజేశారు. అడామో మరణం దేశానికి తీరని లోటు అని, తనకు ఎంతో నమ్మకస్తుడైన దౌత్యవేత్తను కోల్పోయానని ఒడింబా ట్వీట్ చేశారు.

అడామో (62) శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో పాల్గొన్నాడు. మీటింగ్ జరుగుతుండగానే గుండెపోటు రావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కాగా, అడామో మృతికి వివిధ దేశాలకు చెందిన అధినేతలు సంతాపాలు తెలియజేస్తున్నారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా ట్విటర్ ద్వారా సంతాపం ప్రకటించారు. అడామో కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మౌలిక వసతులు, సాగునీటి కల్పనతో గ్రామాలకు చేరుకుంటున్న ప్రజలు:మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి, జనవరి 21:: తెలంగాణ ప్రభుత్వం గ్రామీణా ప్రాంతాల్లో కల్పిస్తున్న సౌకర్యాలతో పట్టణాల నుంచి గ్రామాలకు తిరిగి వస్తున్నారని వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. వనపర్తి మండలం చిమనగుంట పల్లిలో పల్లెనిద్రలో భాగంగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వనపర్తి క్యాంపు కార్యాలయంలో 70 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 20.64 లక్షల విలువైన చెక్కులను అందజేసి వారితో సహపంక్తి భోజనం చేశారు.

నల్లచెరువుపై రూ.కోటి 15 లక్షలతో, వశ్యా తండాలో రూ.84 లక్షలతో నిర్మించే సీసీ రహదారులు, మెట్ పల్లిలో రూ.45 లక్షలతో నిర్మించే సీసీ డ్రెయిన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రాజనగరం అమ్మచెరువు పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఎనిమిదేళ్ల పాలనలో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో మౌళిక వసతులు, సదుపాయాలు పెరిగాయని అన్నారు.

పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణంతో సౌకర్యాలు మెరుగయ్యాయని వివరించారు. మిషన్ భగీరథ పథకంతో ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీరు అందుతుందని పేర్కొన్నారు. చెరువులు, కుంటల మరమ్మతులతో సాగునీటి వసతులు, భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. వనపర్తి చుట్టూ ఉన్న చెరువుల పునరుద్దరణతో ప్రజలకు ఆహ్లాదంతో పాటు పట్టణంలో బోరుబావులు రీఛార్జ్ అయ్యాయని వెల్లడించారు.

రహదారుల విస్తరణ పూర్తయితే వనపర్తి మోడల్ పట్టణంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రతి నెలా 47 లక్షల మందికి ఆసరా ఫించన్లు అందజేస్తున్నామని మంత్రి వివరించారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.

# కంటి వెలుగు నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత, సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శికి జనవరి 19, 20వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన



కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 రోజుల్లో 3,82,616 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 99,968 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 77,142 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేశామని అధికారులు వివరించారు. కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ లను, సంబంధిత అధికారులను సీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శని ఆదివారాలు క్యాంపులు ఉండవని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9-15 లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్ డేట్ చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని, జిల్లా కలెక్టర్ లు సదరు బృందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో నిర్వహించిన 2 రోజులు క్యాంపులో 11 జిల్లాల పరిధిలో 53% పైగా కళ్ళద్దాల పంపిణీ/ఆర్డర్ అవసరం అయ్యాయని సీఎస్ తెలిపారు. జిల్లాలో ఉన్న బఫర్ బృందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలని అన్నారు. జిల్లాలో రాబోయే 15 రోజులలో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు కావాలని, దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలని, ప్రతి రోజూ ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ బృందాల ద్వారా ప్రతి రోజూ ఫీడ్ బ్యాక్ తీసుకొని చిన్న, చిన్న లోటుపాట్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్ళద్దాల స్టాక్ ను కలెక్టర్లు ప్రతి రోజూ పర్యవేక్షించాలని, అవసరమైన కళ్ళద్దాల స్టాక్ వివరాలు పాయింట్ల వారిగా ముందుగా సమాచారం అందిస్తే జిల్లాలకు సకాలంలో సరఫరా చేస్తామని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 55 బృందాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శుక్రవారం నాటికి 13,673 మందికి జిల్లాలో కంటి పరీక్షలు నిర్వహించి 4270 మందికి రీడింగ్ కళ్ళద్దాలు అందించామని అన్నారు. సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డా. మాలతి, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# చైనాతో ఉద్రిక్తతల నేపథ్యంలో.. ఈశాన్య సరిహద్దులో భారీ వాయు విన్యాసాలు

న్యూఢిల్లీ, జనవరి 21:చైనాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈశాన్య సరిహద్దులో భారీ వాయు విన్యాసాలకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) సిద్ధమైంది. ఈశాన్య ప్రాంతంలోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) సమీపంలో మరి కొన్ని రోజుల్లో 'ప్రళయ్' పేరుతో వైమానిక విన్యాసాలు చేపట్టనున్నది. దీనికి కోసం ఇప్పటికే పలు సన్నాహాలు చేసింది. డ్రోన్ స్క్వాడ్రన్‌ను సరిహద్దు ప్రాంతానికి తరలించడంతోపాటు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ స్క్వాడ్రన్‌ను మోహరించింది. రాఫెల్, సుఖోయ్-30 యుద్ధ విమానాలతోపాటు రవాణా, ఇతర విమానాలతో మెగా కాగా, ఈశాన్య సరిహద్దులోని డొక్లామ్ ప్రాంతంలో సైనిక కార్యకలాపాలను చైనా పెంచుతున్నది. ఈ నేపథ్యంలో భారత వైమానిక దళానికి చెందిన తూర్పు కమాండ్ అప్రమత్తమైంది. ఎల్ఏసీ సమీపంలోకి చైనా యుద్ధ విమానాలు దూసుకురావడాన్ని గమనించిన భారత యుద్ధ విమానాలు ఇటీవల పలుసార్లు తరిమికొట్టాయి.

మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో ఇటీవల కమాండ్ స్థాయి వాయు విన్యాసాలను ఐఏఎఫ్ నిర్వహించింది. ఇది జరిగిన పక్షం రోజుల్లో తాజాగా రెండోసారి భారీ స్థాయి వాయు విన్యాసాలు చేపట్టేందుకు భారత వాయు దళం సన్నద్ధమైంది

# గుజరాత్‌లో యువ పశుపోషకుల జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, జనవరి 21: మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ అధికారుల సమక్షంలో గుజరాత్‌లో యువ పశుపోషకుల జాతీయ సదస్సు ప్రారంభిస్తున్న కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాలా

భవిష్యత్తు,ఎదురవుతున్న సవాళ్లు, విధాన నిర్ణయ ఆవశ్యకత అంశాలపై గుజరాత్‌లో భుజ్ కచ్ లో జరిగిన యువ పశుపోషకుల జాతీయ సదస్సులో విస్తృత చర్చలు జరిగాయి. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పురుషోత్తం రూపాలా ప్రారంభించిన సదస్సులో 16 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

పశుపోషణ, పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం సహజీవన్ ? సెంటర్ ఫర్ పాస్టోరలిజం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఒంటె పాల సేకరణ, మేలు జాతి పశువుల గుర్తింపు, మేలు జాతి పశువుల పరిరక్షణ, పాల ఉత్పత్తుల తయారీ తదితర అంశాల్లో కేంద్రం స్థానిక యువతకు శిక్షణ ఇస్తోంది.

త్వరగా పాడైపోయే అవకాశం ఉన్న వస్తువులను నిల్వ చేయడానికి, రవాణా చేయడానికి స్వదేశీ ఉన్నిని ఉపయోగించడానికి గల అవకాశాలు కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. స్వదేశీ ఉన్ని అభివృద్ధిపై ఏర్పాటైన జాతీయ మిషన్ మేక, గొర్రెలు, గాడిద,బర్రె పాలు, పాల ఉత్పత్తులను అభివృద్ధి చేసి ప్రచారం చేసే అంశంపై దృష్టి సారించింది. మేక, గొర్రెలు, గాడిద,బర్రె పాలు, పాల ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేసి మార్కెటింగ్ అవకాశాలు ఎక్కువ చేయడానికి గల అవకాశాలను కూడా మిషన్ పరిశీలిస్తోంది.

సదస్సులో మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పశుసంవర్ధక కమిషనర్ డాక్టర్ అభిజిత్ మిత్ర, పశుసంవర్ధక సంయుక్త కమిషనర్ డాక్టర్ సుజిత్ దత్తా, పశుసంవర్ధక సంయుక్త కమిషనర్ డాక్టర్ దేబాలినా దత్తా, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ సలహాదారు శ్రీ సుమేద్ నగ్రారే సదస్సులో పాల్గొన్నారు. ఒంటెల కోసం ఏర్పాటైన జాతీయ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎ సాహూ, జాతీయ ఉన్ని పరిశోధనా కేంద్రం కి చెందిన డాక్టర్ వినోద్ కదమ్, జాతీయ వ్యవసాయ విధానం, పరిశోధన సంస్థ ప్రధాన సైంటిస్ట్ డాక్టర్ ఎ సాహూ, జాతీయ ఉన్ని పరిశోధనా కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఖేమ్ చంద్ కూడా సదస్సులో పాల్గొన్నారు. జీవనోపాధిపై సమగ్ర దృక్కోణం, పశుపోషకులను ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి జరుగుతున్న ప్రయత్నాలు, అందించవలసిన సహకారం తదితర అంశాలు సదస్సులో చర్చకు వచ్చాయి.

భారతదేశంలో పశువులను పోషిస్తూ జీవిస్తున్న వారి సంఖ్యపై స్పష్టమైన గణాంకాలు అందుబాటులో లేవు. ప్రస్తుతం పశువులకు సంబంధించిన అందుబాటులో ఉన్న అధికారిక సమాచారం నిర్వహణ వ్యవస్థ ను ప్రతిబింబించడం లేదు. పశువుల పోషణ కోసం పశుకాపరులు ఒక ప్రాంతంలో లభించే వనరులను అందరూ కలిసి వినియోగించుకుంటారు. పశు పోషణ కోసం వివిధ పద్ధతులు వినియోగంలో ఉన్నాయి. కొంతమంది ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణిస్తూ తమ పశువులను పోషిస్తారు. ఒంటెలు, పశువులు, బాతులు, గాడిదలు, మేకలు, పందులు, గొర్రెలు బర్రెల పోషణలో ఈ విదానం అనుసరిస్తారు. కొన్ని రకాల పశువుల పోషణ నిలకడగా ఒకే ప్రాంతంలో జరుగుతుంది.

చాలా మంది పశుపోషకులు సాంప్రదాయ కులాలకు చెందిన వారు, కానీ "సాంప్రదాయేతర పశు పోషకులు'' అని అని గుర్తింపు పొందిన వారు సంచార పద్ధతిలో పశువుల పెంపకంలో సాగిస్తున్నారు. దేశ పాలు, మాంసం అవసరాలను పశు పోషకులు ఎక్కువగా తీరుస్తున్నారు. పశువుల వ్యర్థాలు ఎరువుగా ఉపయోగపడుతుంది. అనేక మంది పశువుల పెంపకం దారులకు ఎరువు ప్రధాన ఆదాయ వనరుగా ఉంది.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com